
విలేకరులు కావలెను
చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక
ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

## ప్రకాశ్ రాజ్‌పై వందకోట్లకు పరవునష్టం

### కేసు దాఖలు చేసిన టిటిడి బోర్డ్ సభ్యుడు భాను



**తిరుపతి,ఏప్రిల్18 ( చట్టం న్యూస్ ):** నటుడు ప్రకాశ్ రాజ్‌పై టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి పరువు నష్టం దావా వేశారు. రామలక్ష్మణులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంపై నటుడు ప్రకాశ్ రాజ్‌పై రూ.100 కోట్లకు దావా వేశారు. భాను ప్రకాశ్ తరఫు న్యాయవాది.. ప్రకాశ్ రాజ్‌కు లీగల్ నోటీసులు పంపించారు. హిందువుల మనోభావాలు కించపరిచేలా ఆయన వ్యాఖ్యలు చేశారని భాను ప్రకాశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా హిందువులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో రామ లక్ష్మణులపై ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. రామలక్ష్మణులు ఉత్తరభారతదేశం నుంచి వచ్చిన

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 • సంచిక : 96 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi ఆదివారం 19 ఏప్రిల్ 2026 • పేజీలు : 8 • వెల 2/-

## పునర్వికకు పునర్జన్మ

### నూరేళ్లు జీవించు చిట్టితల్లీ

### ఖరీదైన ఇంజక్షన్‌కు లోకేశ్ సాయం



**అమరావతి,ఏప్రిల్18 ( చట్టం న్యూస్ ):** అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ టైప్-1) వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్విక అనే చిన్నారికి శనివారం వైద్యులు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ చేసినట్లు

మిగతా 2వ పేజీలో..

## రాముడిపై నోరు పారేసుకున్న ప్రకాశ్ రాజ్

### నటుడి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం

### మండిపడ్డ జనసేన నేత నాగబాబు



**అమరావతి,ఏప్రిల్18 ( చట్టం న్యూస్ ):** ఇటీవల కేరళ సాహిత్యోత్సవంలో ప్రకాశ్ రాజ్ రామాయణం గురించి చేసిన వ్యాఖ్యలు చినికి చినికి గాలివానగా మారుతున్నాయి. రాముడు ఉత్తరాది కూలీ అని, దక్షిణాదికి వలస వచ్చాడని దుర్మార్గపు వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పలు ప్రాంతాలలో ఆయనపై రామభక్తులు కేసులు వేస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి సైతం ప్రకాశ్ రాజ్‌పై పరువునష్టం దావా వేసి, లీగల్ నోటీసులు పంపారు. ఆయన సహ నటీనటులు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. మరికొందరైతే ప్రకాశ్‌రాజ్ నటిస్తున్న సినిమాలను బాయ్‌కాట్ చేయాలని పిలుపు నిస్తున్నారు. ప్రకాశ్ రాజ్‌ను సినిమాల నుండి తొలగించాలని సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ నటుడు, నిర్మాత, జనసేన శాసనమండలి సభ్యులు నాగబాబు

మిగతా 2వ పేజీలో..

## మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

- బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి
- ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి
- కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన
- కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు
- 13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు



**న్యూఢిల్లీ,ఏప్రిల్18 ( చట్టం న్యూస్ ):** మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298-230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా

మిగతా 2వ పేజీలో..

## మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

- డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు
- అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్



**చెన్నై,ఏప్రిల్18 ( చట్టం న్యూస్ ):** మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ

మిగతా 2వ పేజీలో..

# మూడుసార్లు గోదావరి పుష్కరాలు నిర్వహించే అదృష్టం

- పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం
- రాజధాని అమరావతి రైతుల త్యాగం మరువలేనిది
- రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అభివృద్ధిని అడ్డుకుంటోంది
- మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు



**నిడదవోలు,ఏప్రిల్18 ( చట్టం న్యూస్ ):** గోదావరి పుష్కరాలను వచ్చే యేడు బ్రహ్మాండంగా నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అప్పటిలోగా పోలవరం పూర్తి చేస్తామని అన్నారు. గోదావరి పుష్కరాలను మూడోసారి నిర్వహించే అదృష్టం తనకే దక్కిందని అన్నారు. పుష్కరాల కంటే ముందుగానే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో, 2024లో వచ్చిన మెజార్టీ ఎప్పుడూ చూడలేదని ప్రస్తావించారు. తెలిపారు. అమరావతి రాజధానిగా కేంద్రం ఓ బిల్లు తెచ్చిందని పేర్కొన్నారు. అమరావతి రైతుల త్యాగం మరువలేనిదన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేసి, పేదలకు అన్నం లేకుండా చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో గొడ్డలి పార్టీ ఉందని.. పేదల సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టడానికి జగన్ అండ్ కోకు మనసొప్పదని విమర్శించారు. పేదలకు అన్నం పెట్టలేని పార్టీలు ఉన్నా ఒక్కటే.. లేకున్నా ఒక్కటేనని ఆగ్రహించారు. అందరినీ నరుకుతామని చెప్పి, నరబలి ఇస్తామని ఆ పార్టీ శ్రేణులు అంటున్నాయని దుయ్యబట్టారు. ఇక్కడ ఉన్నది 1995 సీబీఎన్.. ఆ గొడ్డలి పార్టీ ఆగడాలను సాగనివ్వనని సీఎం హెచ్చరించారు. ఆడబిడ్డలను చట్టసభల్లో చూడాలనేదే తన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. మహిళలకు వ్యతిరేకంగా పనిచేసే పార్టీలు మనుగడ సాగించలేకుండా చేయాలని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఎన్నికల ముందు చెప్పానని తెలిపారు. 'మన ఇల్లు - మన వీధి - మన ఊరు' అనే ఆలోచన ప్రజలకు రావాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కోసం 15 నెలలుగా కష్టపడుతున్నానని పేర్కొన్నారు. ఈ శనివారం 'జలధార జలహారతి' అనే థీమ్‌తో ముందుకు వచ్చానని.. వంద రోజులు కార్యాచరణతో పనిచేస్తానని స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్రంలో నూటికి నూరు శాతం చెత్తను సేకరించే బాధ్యతను తీసుకుంటామని తెలిపారు. చెత్తే మన సమస్య.. మన ఆరోగ్యానికి సమస్య అని చెప్పారు. 13 నగరాల్లో స్వీపింగ్ యంత్రాలు తెస్తున్నామని.. టెండర్లు పిలిచామన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని వెల్లడించారు. సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ప్రతీనెల

మిగతా 2వ పేజీలో..

## తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్రమంత్రి అల్పాహార విందు


### హాజరైన సిఎం రేవంత్ సహా పలువురు నేతలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్18( చట్టం న్యూస్ ) :** తెలుగు రాష్ట్రాల నేతలకు ఆంధ్ర నుంచి కేంద్రమంత్రిగా ఉన్న భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆతిథ్యం ఇచ్చారు. శనివారం ఉదయం తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపులు చేశామని.. త్వరలో అందజేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ 2029 నుంచి అమలు చేసేందుకు ఒక ప్రయత్నం చేశామని.. కానీ విపక్షాలు వ్యతిరేకించాయన్నారు. 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. అల్పాహార విందుకు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కుమారస్వామి, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హాజరయ్యారు. ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కూడా ఈ విందులో పాల్గొన్నారు.

## తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

- కెరిమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత
- నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు
- ఏప్రిల్‌లో మరింత పెరిగే అవకాశం



**హైదరాబాద్,ఏప్రిల్18 ( చట్టం న్యూస్ ):** తెలంగాణలో రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఏప్రిల్ చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఏప్రిల్ తెలంగాణలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఉదయం నుంచే భానుడు భగభగమంటున్నాడు. వివిధ

మిగతా 2వ పేజీలో..

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

### రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులు



**టెహ్రాన్,ఏప్రిల్18 ( చట్టం న్యూస్ ):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. నౌకా దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఇరాన్ మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేసింది. తాజాగా హోర్ముజ్‌లో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై కాల్పులు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులకు పాల్పడినట్టు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. వాటిల్లో భారత జెండా

మిగతా 2వ పేజీలో..

## రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ఆనందం

- దేశాన్ని విభజించే కుట్రలను ఆపారు
- వారందరికీ ఎన్నో కృతజ్ఞతలు
- ఎక్స్ వేదికగా స్టాలిన్ వెల్లడి



**చెన్నై,ఏప్రిల్18( చట్టం న్యూస్ ) :** లోక్‌సభలో శుక్రవారం రాజ్యాంగ 131 సవరణ బిల్లు 2026 వీగిపోయింది. దీంతో నల్లచట్టమైన డీలిమిటేషన్‌ని కేంద్రం ఉపసంహరించుకుంది. డీలిమిటషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేసిన పోరాటం పార్లమెంటులో విజయం సాధించిందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. దానిని ఓడించినందుకు ఇండియా బ్లాక్ ఎంపీలకు, మహిళలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వీడియో పోస్టు చేశారు. నేను

మిగతా 2వ పేజీలో..

## రాముడిపై అనుచిత వ్యాఖ్యలు

- బేషరతుగా క్షమాపణలు చెప్పాలి
- లేదంటే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాలి
- విశ్వహిందూపరిషద్ తీవ్ర హెచ్చరిక

**అమరావతి,ఏప్రిల్18( చట్టం న్యూస్ ) :** సినీ నటుడు ప్రకాష్ రాజ్.. శ్రీరాముడిపై చేసినట్లు ఆరోపిస్తున్న వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదాస్పదంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై విశ్వ హిందూ పరిషత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. హిందూ సమాజానికి ప్రకాష్ రాజ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. క్షమాపణలు చెప్పకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించింది. అమరావతిలో మీడియాతో మాట్లాడిన విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్యరవికుమార్, సినీ నటుడు ప్రకాష్ రాజ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రకాష్ రాజ్ తన వ్యాఖ్యలతో హిందువుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శించారు.. ప్రకాష్ రాజ్ జాతీయతకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, దేశ భావజాలాన్ని అవమానించే విధంగా

మిగతా 2వ పేజీలో..

# ప్రకాశ్ రాజ్‌పై వందకోట్లకు పరవునష్టం

**మొదటి పేజి తరువాయి..**

వలస కూలీలు అంటూ వ్యాఖ్యానించారు. ఉత్తరభారత దేశానికి చెందిన రామలక్ష్మణులు.. దక్షిణాదికి చెందిన రావణుడి పొలంలో పండ్లను దొంగతనం చేశారని అన్నారు. అయితే రామలక్ష్మణులను వలస కూలీలు అంటూ ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలపై హిందూ సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

# మూడుసార్లు గోదావరి పుష్కరాలు నిర్వహించే అదృష్టం

**మొదటి పేజి తరువాయి..**

పేదల సేవలో 60 లక్షల మందికి, ఏడాదికి రూ.33వేల కోట్లతో పెన్షన్లు ఇస్తున్నామని వివరించారు. అక్వాకల్చర్‌ను పరిశ్రమగా తీసుకెళ్లాలని సూచించారు. అక్వా కల్చర్‌తో కొంత కాలుష్య సమస్యలు వస్తున్నాయని ప్రస్తావించారు. ఆ కాలుష్యం లేకుండా చర్యలు తీసుకుని, అక్వాను అభివృద్ధి చేస్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నిడదవోలు పర్యటనలో తక్కువ అభివృద్ధి చూపించిన శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే ఆకస్మిక తనిఖీలకు వస్తానని తెలిపారు. బాగా పనిచేస్తే అభినందిస్తానని.. లేకపోతే పని నేర్పిస్తానని.. అప్పటికీ బాగాలేకపోతే.. ఇక బాగుండదని హెచ్చరించారు. అధికారులు, తాను ప్రజలకు సేవకులం మాత్రమేనని.. పెత్తందార్లం కామని స్పష్టం చేశారు. కొన్ని శాఖలకు వ్యసనాలు ఉన్నాయని.. ఆ వ్యసనాలు పోవాలని సీఎం చంద్రబాబు మందలించారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేశ్‌లు పాల్గొన్నారు.

# రాముడిపై నోరు పారేసుకున్న ప్రకాశ్ రాజ్

**మొదటి పేజి తరువాయి..**

సైతం ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. ట్విట్టర్ వేదికగా ఆయన తన మనసులోని భావాలను వ్యక్తం చేశారు. 'శ్రీరాముడు కేవలం హిందువుల దేవుడు మాత్రమే కాదు. ఆయన ధర్మానికి ప్రతీక. ఆయనను అవమానించడం లేదా తగ్గించాలని చూడటం ధైర్యం కాదు... అహంకారం! మానసిక అంధత్వం వల్ల జరిగే పొరపాటు అది' అని అన్నారు.రాముడిని ఎగతాళి చేసేవారు తమని తాము నష్టపర్చుకుంటున్నారని, అజేయమైన ధర్మాన్ని కాపాడే శక్తులు నిరంతరం పని చేస్తుంటాయని నాగబాబు అభిప్రాయ పడ్డారు. చరిత్రలో న్యాయానికి వ్యతిరేకంగా నిలిచినవారు పతనమయ్యారని, అదే విధంగా రాముడిపై విషం చిమ్మే వారి భవిష్యత్తు కూడా అదే అవుతుందని నాగబాబు అన్నారు. 'రాముడి పేరే ఓ కవచమని, ఆయన కథ ఖడ్గమని, ఆయన ఉనికి నాగరికతకు అచంచలమైన కోట' అని నాగబాబు ఆ పోస్ట్‌లో పేర్కొంటూ, ఇన్ డైరెక్ట్‌గా ప్రకాశ్ రాజుకు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. తాజాగా ప్రకాశ్ రాజ్‌ను ఉద్దేశించి నాగబాబు మరో ట్వీట్‌ను పోస్ట్ చేశారు. 'ప్రకాశ్ రాజ్‌గారూ మీరు... నాస్తికుడినని చెప్పారు. అయితే మీ తల్లి అంత్యక్రియలను ఆవిడ విశ్వాసాన్ని పరిగణనలోకి తీసుకుని క్రైస్తవ పద్ధతిలో మీరు నిర్వహించారు. అది కొడుకుగా మీ బాధ్యత అని మేం గౌరవించాం. అదే భావనతో మీరు కోట్లాదిమంది నమ్మకాన్ని గౌరవించాలి. నాస్తికత్వం అంటే దేవుళ్ళను లేదా విశ్వాసాలను ఎగతాళి చేయడం కాదు. అది ఒక తార్కిక ఆలోచనా విధానం. హిందూమతం మాత్రమే నాస్తికత్వాన్ని కూడా ఓ తాత్విక ఆలోచనగా అంగీకరిస్తుంది. అలాంటి సంప్రదాయాన్ని నిర్లక్ష్యం చేయడం తార్కికత కాదు... అగౌరవపర్చడం. ఇతర దేశాల్లో అయితే ఇలాంటి మాటలు చెప్పినందుకు మీరు తీవ్రమైన ఇబ్బందులకు లోనయ్యేవారు. నేను మీ గురించి చేస్తున్న చివరి వ్యాఖ్య ఇదే. ఇక మీదట మీదో వాదించను' అని నాగబాబు తెలిపారు. మరి దీనిపై ప్రకాశ్ రాజ్ ఎలా స్పందిస్తాడో చూడాలి.

# మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

**మొదటి పేజి తరువాయి..**

జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హార్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

**మొదటి పేజి తరువాయి..**

ఉన్న ట్యాంకర్ ఒకటి ఉన్నట్టు సమాచారం. హోర్మూజ్ జలసంధి గుండా వెళ్తున్న రెండు వాణిజ్య నౌకలపై ఐఆర్‌జీసీకి చెందిన ఇరాన్ గన్‌బోట్లు కాల్పులు జరిపాయి. అయితే ఈ దాడిలో ట్యాంకర్లు, వాటిల్లోని సిబ్బంది సురక్షితంగానే ఉన్నారని సమాచారం. ఈ నేపథ్యంలో భారత్‌కు చెందిన మరో రెండు నౌకలను దారి మళ్లించినట్టు 'ట్యాంకర్ ట్రాకర్స్' తెలిపింది. ఇరాక్ నుంచి రెండు మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్‌కు తీసుకొస్తున్న ట్యాంకర్లు హోర్మూజ్ జలసంధి నుంచి వెనక్కి మళ్లినట్టు సమాచారం. కాగా, అమెరికాతో చర్చల సందర్భంగా హోర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు శుక్రవారం ఇరాన్ ప్రకటించింది. అయితే ఇరాన్ ఓడ రేవుల చుట్టు అమెరికా దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. దీంతో ఇరాన్ తిరిగి హోర్మూజ్ జలసంధిని మూసేసింది. హోర్మూజ్ జలసంధిని మూసేసినట్టు ఇరాన్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఈ కాల్పులు జరిగాయి.

# రాముడిపై అనుచిత వ్యాఖ్యలు

**మొదటి పేజి తరువాయి..**

వ్యవహరిస్తున్నారని విమర్శించారు సత్యరవకుమార్.. ఆయన ప్రవర్తన హిందూ సమాజాన్ని కించపరిచేలా ఉందని అన్నారు. శ్రీరాముడిని అవమానించినందుకు హిందువులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని వీహెచ్‌పీ స్పష్టం చేసింది. లేనిపక్షంలో ఃజీతీసజీనిణ ఆజీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించింది. ప్రకాష్ రాజ్‌పై హిందూ సమాజం మొత్తం కలిసి క్రిమినల్ కేసులు వేస్తామని, ఆయన సినిమాలను బహిష్కరించాలని కూడా పిలుపునిచ్చారు. దర్శకులు, నిర్మాతలు, ఇతర హీరోలు తమ సినిమాల్లో ప్రకాష్ రాజ్‌కు అవకాశాలు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారం ప్రస్తుతం రాజకీయ, సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రకాష్ రాజ్ నుంచి దీనిపై స్పందన రావాల్సి ఉంది.

# తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**మొదటి పేజి తరువాయి..**


పనుల కోసం బయటకు వెళ్లిన ప్రజలు ఎండవేడిమి తట్టుకోలేక ఆపసోపాలు పడుతున్నారు. శనివారం కుమురంభీం జిల్లా కెరిమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఎండపల్లిలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రోజు రోజుకూ ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ సూచించింది.

ఉదయం నుంచే ఎండ తీవ్రత విపీతరంగా ఉంటోంది. ఉక్కపోత వాతావరణం పెరిగి రాత్రిపూట కూడా ఉష్ణోగ్రతలు తగ్గడం లేదు. మార్చి చివరి నుంచి సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలో కొన్ని ప్రాంతాల్లో వర్షాల వల్ల కొంత ఉపశమనం లభించినప్పటికీ, ఎండలు మళ్లీ తీవ్రరూపం దాల్చాయి. ప్రస్తుతం సాధారణం కంటే 3 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ పరిస్థితులకు ప్రధాన కారణంగా ఎల్ నినో ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు 0.5 నుంచి 1 డిగ్రీ పెరగడంతో ఎల్ నినో ప్రభావం ఏర్పడి, దక్షిణ భారతదేశంపై ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎల్ నినో కారణంగా నైరుతి రుతుపవనాలు బలహీనపడి, వర్షపాతం తగ్గే అవకాశం ఉంది. వేసవి కాలం మరింత తీవ్రంగా ఉండవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రోజుల్లో ముఖ్యంగా మే, జూన్ నెలల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే సూచనలు ఉన్నాయి. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

# పునర్వికకు పునర్జన్మ

**మొదటి పేజి తరువాయి..**

మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ మేరకు తాను ఇచ్చిన హామీ నెరవేరిందంటూ 'ఎక్స్'లో ఆయన పోస్టు పెట్టారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఈ చిన్నారికి ఇంజెక్షన్ కోసం రూ.16 కోట్లు అవసరమైన విషయం తెలిసిందే. దాతలు స్పందించి రూ.10 కోట్లు మేర సమకూర్చగా.. చిన్నారి తల్లిదండ్రులు 'ఎక్స్'లో చేసిన అభ్యర్థనకు స్పందించిన మంత్రి నారా లోకేశ్ . మిగతా రూ.6 కోట్లు సమకూర్చడం తన బాధ్యత అని ఆ కుటుంబానికి ఫిబ్రవరిలో హామీ ఇచ్చారు. ఈ మేరకు విదేశాల నుంచి జోల్ జెన్ స్మా ఇంజెక్షన్‌ను లోకేశ్ తెప్పించగా.. ఆయన సమక్షంలోనే హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో వైద్యులు శనివారం పునర్వికకు ఇంజెక్షన్ చేశారు. ఈ నేపథ్యంలో 'నా హామీ నెరవేరింది. పునర్వికకు ఈ రోజు ఇంజెక్షన్ చేశారు. నూరేళ్లు జీవించు చిట్టి తల్లీ' అని పేర్కొంటూ లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. తమకు అండగా నిలిచి, తమ పాప ప్రాణాల్ని కాపాడేందుకు సాయం చేసిన మంత్రి లోకేశ్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల సోషల్ మీడియాలో పునర్వికను బతికించాలని డొనేషన్స్ పేరుతో మహా యజ్ఞమే జరిగింది. ఎట్టకేలకు ప్రభుత్వం సైతం దిగి వచ్చింది. సోషల్ మీడియాలో వచ్చిన డోనేషన్‌తో పాటు ప్రభుత్వం సహాయం చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ ముందుకు వచ్చారు. ఇంజక్షన్ అమెరికా నుంచి హైదరాబాద్ తెప్పించడానికి సాయం చేశారు. రూ. 16 కోట్లలో రూ. 10 కోట్ల విరాళాలు సేకరించగా.. మిగిలిన రూ.6 కోట్లు సమీకరించారు. పుర్విక భవిష్యత్తుకు సైతం



హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగలి సురేశ్‌కుమార్, పుష్పావతి దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె పునర్వికశ్రీ 2025 మే 12న జన్మించింది. పునర్విక ఆరు నెలలైన తన శరీరాన్ని కదిలించలేక పోయింది. దీంతో కంగారు పడిన పేరెంట్స్ సమీప కర్నూలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. ఆ డాక్టర్ల సిఫార్స్ మేరకు హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ హాస్పటల్‌కు తీసుకెళ్లారు.. చిన్నారిని పరిస్థితి, రిపోర్ట్స్‌ను పూర్తిగా పరిశీలించిన వైద్యులు అరుదైన సమస్యను గుర్తించారు. స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే జన్యుపరమైన సమస్య ఉందని స్పష్టం చేశారు. అది వెన్నెముకలోని నరాల కణాలను దెబ్బతీసే ఒక జన్యుపరమైన వ్యాధి. ఇది కండరాల బలహీనత, క్షీణతకు దారితీస్తుంది. ఈ వ్యాధి వల్ల నడక, శ్వాస, మింగడం, కదలికలు కష్టమవుతాయి. ఇది తరచుగా పిల్లలలో కనిపిస్తుంది. దీనికి న్యూసిన్సెన్, జో÷-జలెన్స్మా, రిస్డిఎ÷-లామ్ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. అయితే.. ఒక్క ఇంజెక్షన్ విలువ రూ. 16 కోట్లు ఉంటుంది. ఆ ఇంజెక్షన్ ద్వారా పునర్విక బతుకుతుందట. ఇక ఆ పాప బతకాలంటే

# మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

**మొదటి పేజి తరువాయి..**

డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. అందుకే దానిని అడ్డుకున్నామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు. తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లకెంత ధైర్యం అని నాకు అపిస్తుంటుంది' అని రాహుల్ అన్నారు. పార్లమెంటులో పరిణామాలపై మాట్లాడుతూ, కొత్త బిల్లు పేరుతో వాళ్లు పార్లమెంటు ముందుకు వచ్చారని, దానిని మహిళా బిల్లు అని చెబుతున్నారని, అయితే మహిళా బిల్లును 2023లోనే ఆమోదించడం జరిగిందని తెలిపారు. బిల్లు వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజనేనని అన్నారు. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించడం, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలను బలహీనపరచడం బిల్లు ఉద్దేశమని, అందువల్లే ఆ బిల్లును తాము ఓడించామని చెప్పారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అనీ, అన్ని రాష్ట్రాల ను సమానంగా చూడాలని, కేంద్రంలో ప్రతి రాష్ట్రానికి మాట్లాడే అవకాశం, భాష, సంప్రదాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వీలుండాలని అన్నారు. బీజేపీ పాలనా విధానం ఇందుకు భిన్నంగా ఉందని, ప్రధానమంత్రి ఒకే దేశం, ఒకే నేత, ఒకే భాష, ఒకే ప్రజ అంటూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం గుత్తాధిపత్యాన్ని తమ కూటమి అడ్డుకుంటుందని చెప్పారు. ఢిల్లీ నుంచి తమిళనాడును శాసించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుకుంటున్నాయని రాహుల్ విమర్శించారు. అయితే ఇందుకు తాము ఎంతమాత్రం అనుమతించేది లేదన్నారు. తమిళనాడు తన భవిష్యత్తును తానే నిర్దేశించుకుంటుందని, తమిళ సంస్కృతి, హక్కులు, భాషా పరిరక్షణలో తాము ప్రజలకు బాసటగా ఉంటామని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.


# రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ఆనందం

**మొదటి పేజి తరువాయి..**

ఆనందంతో, నూతన శక్తితో మీ ముందు నిలబడ్డాను. డీలిమిటేషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా మన పోరాటం విజయవంతమైంది. ఈ ప్రమాదాన్ని ఏడాది క్రితమే ఊహించి, ఈ విజయాన్ని సాధించడానికి అవసరమైన పనులన్నీ అప్పుడే మొదలుపెట్టాము. మొదట ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నాయకుల సమన్వయ సమావేశంతో మొదలుపెట్టి, మొన్న మేము నల్లజెండా ఎగురవేసి నల్లచట్టం ప్రతిని దహనం చేశాము. అప్పుడు నేను దహనం చేసిన ప్రతిల మంటను వ్యాపించనివ్వండి అని నేను అన్నాను. అదే నిన్న పార్లమెంటులో కూడా మంటలు చెలరేగాయి' అని స్టాలిన్ వీడియోలో అన్నారు. హిళా రిజర్వేషన్ల నెపంతో మోసపూరిత ప్రయత్నాన్ని ప్రతిఘటించిన తమిళనాడు ప్రజలకు, ముఖ్యంగా మహిళలను ఆయన ప్రశంసించారు. అలాగే శుక్రవారం పార్లమెంటులో 50,60 వ దశకాల నాటి పాత డిఎంకెని చూడడం అంటే ఏమిటని అడుగున్న కొంతమంది అపరిపక్వ వ్యక్తులతో 'ఇదే డిఎంకె' చూడండి' అని నేను చెప్పాను. నిన్న మేమ దాన్ని బలంగా చూపించాం అని స్టాలిన్ వీడియో సందేశంలో అన్నారు. పార్లమెంటులో దీనిని ఓడించిన ప్రతి ఒక్కరికీ తాను కతృతజ్ఞతలు తెలిపారు. ఇండియా బ్లాక్ పార్టీలతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఏకతాటిపై నిలబడటం వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. దేశాన్ని విభజించే ప్రయత్నాల కు ఇది భారీ దెబ్బ అని ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామం ప్రతిపక్ష పార్టీల మధ్య పెరుగుతున్న ఐక్యతను ప్రదర్శిస్తోందని ఆయన తెలిపారు. ఇది మోదీ ప్రభుత్వానికి ఆరంభం మాత్రమే. మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు 12 ఏళ్లలో తొలిసారిగా పార్లమెంటులో వీగిపోయిందని ఆయన ఎత్తిచూపారు. ప్రతిపక్ష పార్టీల సభ్యులకు ఈ సందర్భం స్టాలిన్ కృతజ్ఞతలు తెలిపారు.

# అజయ్ లోన్ చెక్కుల పంపిణీ

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఏప్రిల్ 18 చట్టం ప్రతినిధి :** ఈరోజు గౌరవ మంత్రివర్యుల క్యాంపు కార్యాలయం నూజివీడు లో ఆగిరిపల్లి ఏపిఎం దయాల రాజశేఖర్ గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో,నూజివీడు నియోజకవర్గంలో ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి, నూజివీడు రూరల్ మండలాల పరిధిలో మొత్తం "34 మంది లబ్ధిదారులు కి 38 లక్షలు రూపాయలు " PM AJAY ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్లను చెక్కులను గౌరవ మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారధి గారు చేతుల మీదుగా పంపిణీ చేయటం జరిగింది. అంతేకాకుండా నూజివీడు నియోజకవర్గంలో ఆగిరిపల్లి, చాట్రాయి, ముసునూరు, నూజివీడు రూరల్ మండలాల్లో మొత్తం 178 మంది వివోఏలు ( బుక్ కీపర్స్ ) కలరు. వీరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం - సెర్ప్ తరఫున ఒక్కొక్కరికి సెల్ ఫోన్స్ ను సుమారు 34 లక్షల రూపాయల విలువ కలిగిన సెల్ ఫోన్స్ ను గౌరవ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం



జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పిఎం అజయ్ ఎస్సీ కార్పొరేషన్ లోన్లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రభుత్వం అందించినటువంటి సెల్ ఫోన్స్ ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలన్నిటిని స్వయం సహాయ సంఘాలకు చేర్చే విధంగా రిపోర్టులను ఆన్లైన్ చేయాలని తెలియజేశారు. ఆగిరిపల్లి ఏపీఎం దయాల రాజశేఖర్ గారు మాట్లాడుతూ ఆగిరిపల్లి మండలంలో 42 మంది, చాట్రాయి మండలంలో 43 మంది నూజివీడు రూరల్ మండలంలో 56 మంది ముసునూరు మండలంలో 43 మంది ఙూూ లు పనిచేస్తున్నారని వీరు నిత్యం డి ఆర్ డి ఏ - సెర్ప్ డిపార్ట్మెంట్ ద్వారా మొబైల్ బుక్ కీపింగ్,ఇన్కమ్ యాప్ సర్వే, మన డబ్బులు మన లెక్కలు మొదలైన ఆన్లైన్ వర్కులు చేయటానికి ప్రభుత్వం వివో ఏరుకు సెల్ఫోన్లను ఇవ్వాలని నిర్ణయం తీసుకుని ఇవ్వటం జరిగిందని వీటి ద్వారా నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ నక్కనబోయిన వేణు గారు, ముసునూరు టిడిపి మండలపార్టీ అధ్యక్షులు శ్రీ గద్దె రఘు గారు, నూజివీడు రూరల్ మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు శ్రీ యనమదల శ్రీనివాసరావు (వాసు )గారు, చాట్రాయి టిడిపి పార్టీ మండల అధ్యక్షులు శ్రీ ఇజ్జగాని వెంకటేశ్వరరావు గారు మరియు నూజివీడు నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి ఏపిఎం దయాల రాజశేఖర్, ముసునూరు ఏపీఎం కోమటి రాంబాబు, చాట్రాయి ఏపిఎం శ్రీనివాసరావు,నూజివీడు ఏపిఎం లత శ్రీ మరియు నాలుగు మండలాల సీసీలు,నాలుగు మండలాల వివోఏలు,బుక్ కీపర్స్,వివో ప్రెసిడెంట్లు పాల్గొన్నారు. అనంతరం డ్వాక్రా స్వయం సహాయక సంఘాలు తీసుకువచ్చిన కేకును మంత్రివర్యులు కట్ చేశారు.ఎస్ ఎస్ జి సభ్యులందరూ వెలుగు డిపార్ట్మెంట్ తరఫున మంత్రివర్యులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో పతకాలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 18,( చట్టం బ్యూరో) :** విద్యార్థులకు ప్రాథమిక దశ ఉండే గణిత శాస్త్రం పట్ల అవగాహన కల్పించాలని మరియు అందులో పట్టు సాధించేదందుకు ప్రోత్సాహాన్ని అందించాలని తద్వారా వారికి ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.




ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు గణిత శాస్త్రం చాలా ముఖ్యమైనదని మరియు అన్ని పోటీ పరీక్షలలో చాలా కీలకంగా వ్యవహరిస్తుందని వారు చెప్పారు. గణిత శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని పాఠశాలలో నిపుణులైన ఉపాధ్యాయులు శిక్షణ ఇప్పిస్తున్నామని మరియు వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీ పరీక్షలకు సైతం ఎంపిక చేస్తున్నామని వారు చెప్పారు. పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి శిక్షణ ఇస్తూ ఉత్తమ స్థానాలలో స్థిరపడేటట్టు ప్రోత్సాహం అందిస్తున్నామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో యూనిఫైడ్ కౌన్సిల్ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి జతిన్ సిద్ధార్థ, 4వతరగతి, డి.సిన్దశ్రీ,6వ తరగతి, క్రిషిక్ ప్రీన్స్, 7వ తరగతి, నడిపెల్లి సహర్ష్, 9వ తరగతి ఒ శివ స్మరణ్ రెడ్డి, 9వ తరగతి ప్రశంసా పత్రాలను మరియు పతకాలు సాధించినట్లు వారు హర్షం వ్యక్తం చేశారు. విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థులకు పుష్పగుచాలతో అందజేసి భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించాలి ;

- **రోజువారి వేతనం 400 రూపాయలు చెల్లించాలి ;**
- **సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శ్రీధర్ డిమాండ్ ;**

**బోయిన్ పల్లి మండలం / ఏప్రిల్ 18,( చట్టం న్యూస్) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం బూరుగుపల్లి గ్రామ ఉపాధి హామీ కూలీలను సిపిఎం పార్టీ పక్షాన కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. గత రెండు నెలల నుంచి ఈ బోయిన్పల్లి మండలంలో గ్రామాల ఉపాధి హామీ కూలీలకు వారు చేసిన పనికి సకాలంలో డబ్బులు వారి ఖాతాలో జమ చేయకపోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టుగా ఉపాధి హామీ కూలీలు గోడు వెళ్లి బు చ్చుకోవడంజరిగింది. ఉపాధి హామీ కూలీల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం లేకపోవడం వల్ల ఉపాధి హామీ కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే పని ప్రదేశంలో కూడా భద్రతపరంగా తాగునీటి సమస్య, టెంట్ సౌకర్యం, మెడికల్ కిట్టు సౌకర్యం లేకపోవడం వల్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో డబ్బులు చెల్లించి వారి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ పక్షాన పత్రిక ముఖంగా డిమాండ్ చేయడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్ మండల సిపిఎం పార్టీ నాయకులు కుడుకల గిరిబాబు, మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# ప్రపంచ శాంతి కోసం - యుద్ధం ఆపాలి

**అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం**



**మహబూబ్ నగర్ 18 ఏప్రిల్ 2026 ( చట్టం న్యూస్ ) :** వనపర్తి జిల్లా కేంద్రంలో అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ దేశం ఇరాన్ పై దాడి చేయడానికి ఖండిస్తూ అమెరికా సామ్రాజ్యవాదంతో ప్రపంచ దేశాల మానవ మనుగడకు ముప్పు తప్పదని శాంతికాముకులు ఐక్యంగా ప్రతీక టించి పోరాడాలని ప్రజా సంఘాల నేతలు అంబేద్కర్ చౌరస్తా నుంచి రాజీవ్ చౌక్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా అమెరికా సామ్రాజ్యాధి కారము నశించాలి అంటూ ప్రపంచ శాంతి వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ విద్యార్థులు ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ప్రధాన సమన్వయ కార్యదర్శి శివ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు.

ఏప్రిల్ 2026 నాటికి ఇజ్రాయిల్ ఇరాన్ మధ్య వ్యతిరేకత చేరాయి అమెరికా మద్దతు ఇజ్రాయిల్ ఇరాన్ పై దాడులలో ఉదృతం చేసింది ఇరాన్ హార్మోజ్ జలసందని మూసివేయడం చమురు రవాణా పై అని స్థితి అను సౌకర్యాల సమీపంలో దాడులు పక్షమాసియాలు భారీ సంక్షోభానికి దారితీసాయి.

దీనితో అంతర్జాతీయంగా చమరతరులు రవాణా వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపిస్తాయి. ఇరాన్ తనపై అమెరికా తిప్పందం కారణంగా ఆర్మోస్ జర సందడి మసిగిస్తున్నట్లు ప్రకటించగా ఉధృతం మరింత పెరిగాయి.

ఇరాన్ అనే కేంద్రాల సమీపంలో మరియు తెహరాల్లోని కీలక మౌలిక సదుపాయాలపై ఇజ్రాయిల్ అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. ఈ సంఘర్షణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎందర సరఫరకు అంతరాయం కలుగుతుంది.

అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధం వల్ల వేలాది మంది ప్రాణనష్టం జరిగిందని లక్షల మంది క్షతగాత్రులు తమ జీవితాలు కోల్పోయారని భారత దేశంలో నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని ప్రధాని నరేంద్ర మోడీ చేతకానితనం కూడా దీనికి కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ పరంజ్యోతి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి సభను గ్రాండ్ సక్సెస్ చేయాలి..

- **కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలి..**
- **కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 18,( చట్టం బ్యూరో) :** ఈనెల 20వ తేదీ సోమవారం రోజున కాటారం లో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సీఎం సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని కోరారు.

శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన సోమవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి మేడిగడ్డ కాలేశ్వరం ప్రాజెక్టులను సందర్శిస్తారని తెలిపారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి గత బీఆర్ఎస్ పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టును కుప్ప కూల్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు వేలకోట్ల అవినీతికి పాల్పడ్డారనీ, బీఆర్ఎస్ అంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలకుల తప్పులను సరిదిద్దుతూ కాంగ్రెస్ ప్రభుత్వం

సంక్షేమం అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులు చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించిందనీ, ఇందులో భాగంగానే మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలించేందుకు ముఖ్యమంత్రి వస్తున్నారని తెలిపారు. ఆ తర్వాత కాటారం మండలం నస్తురిపల్లి గ్రామంలో జరిగే బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ముఖ్యమంత్రి రైతు సోదరుల కోసం రెండో విడత రైతు భరోసా నిధులను విడుదల చేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కరీంనగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, సర్పంచులు ప్రజాప్రతినిధులు మాజీ కౌన్సిలర్లు కార్పొరేటర్లు కార్యకర్తలు అన్ని విభాగాల కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రాజేందర్ రావు కోరారు. 200 వాహనాల ద్వారా కార్యకర్తలు నాయకులను తరలించేందుకు సమాయత్తమవుతున్నట్లు రాజేందర్ రావు పేర్కొన్నారు.

# గౌడ్‌ల జనాభాను తక్కువ చూపించిన లెక్కలపై గౌడ కులస్థులు ముక్త కంఠంతో ప్రశ్నించాలి

**- గౌడ సంఘం రాష్ట్ర నాయకులు**
**న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏప్రిల్ 18 , (చట్టం బ్యూరో) ;** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో గౌడ కులస్థుల జనాభాను తక్కువ చూపించడంపై గౌడ కులస్థులు ముక్త కంఠంతో ప్రశ్నించాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో పల్లెల్లో ప్రతి గ్రామంలో గౌడ్ లు అత్యధిక సంఖ్యలో ఉంటారు. గౌడ కులస్థులు లేని గ్రామం దాదాపు ఉండదు. అన్ని కులాలతో గౌడ కులం సమ ఉజ్జిగా ఉంటు అన్ని కులాలతో మమేకంగా ఉండటంతో పాటు మంచి ఉన్నత స్వభావంతో గ్రామాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూ ఉంటారు. రాజకీయంగా ఎన్నికల్లో పోటి చేసే ప్రతి పార్టీ అభ్యర్థులు గౌడ కులస్థుల మద్దతు కోరుతారు. బీసి కులాలలో అగ్రకులంగా గౌడ కులం ఉంటుంది. రాజకీయంగా సామాజికంగా ఎదుగుతూ అగ్రకులాలతో అన్ని రంగాలలో పోటీ పడుతూ ప్రత్యేక హోదాను పొందుతున్న కులం గౌడ కులమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి గౌడ కులం ఎంతో శ్రమించిందని అన్నారు. గ్రామాల్లోని కల్లు మండువాల వద్దకు రాజకీయ నాయకులు పోయి ఓట్లు అభ్యర్థించి వారి మద్దతుతో అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు సమగ్ర సర్వేలో కులగణనలో గౌడ కులాన్ని 16,30,187 గా 4.6% శాతంగా మాత్రమే చూపించి తప్పుడు లెక్కలు తెలిపారని అన్నారు. ఈ తప్పుడు సర్వేను అన్ని రాజకీయ పార్టీల గౌడ నాయకులు, గౌడ కుల సంఘాల నాయకులు, గౌడ ఉద్యోగులు, గౌడ విధ్యార్థులు, గౌడ కులస్తులు అందరు ముక్త కంఠంతో ప్రశ్నించి వ్యతిరేకించి సమగ్ర సర్వేను సక్రమంగా చేసి సవరించి సరియైన లెక్కలు చూపించాలని డిమాండ్ చేయాలని కోరారు. గౌడ కులం ఎదగకుండా చేయాలని చూస్తున్నారని అన్నారు.అన్ని కులాలలో గౌడ కులాన్ని తక్కువ చేసి చూపించడం చూస్తుంటే గౌడ కులస్థులు చేతులు ముడుచుకొని కూర్చోరని ఐక్యతతో పోరాడుతారని హెచ్చరించారు.

## బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన




**కొడిమ్యాల, ఏప్రిల్ 18(చట్టం) :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మండలంలోని నాచుపల్లి గ్రామంలో శనివారం బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేజ్ ప్రొటెక్షన్ కమిటీలను నియమిస్తూ బాలబాలికల రక్షణ చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 100 నంబర్లకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలలపరిరక్షణ విభాగం అధికారి శ్రీవాణి, సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి, అంగన్వాడి టీచర్ అర్చన, సుజాత ఆశాలు, యువజన సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పురస్కార గ్రహీత కు సన్మానం



**రాయికల్ ఏప్రిల్ 18 చట్టం :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తెలుగు భాష చైతన్య సమితి, సర్వే జన ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వాగ్దేవి పురస్కారం అందుకున్న చెరుకు మహేశ్వర శర్మను రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శనివారం ఘనంగా సన్మానించారు. తమ పాఠశాలకు చెందిన తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ రాష్ట్ర స్థాయిలో కందుకూరి వీరేశలింగం పంతులు స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారం అందుకోవడం అభినందనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రాజశేఖర్, అయిత పద్మ, గుండేటి తరంగిణి, ఏనుగు రజిత, పుర్రె రమేష్, సంగాత్రి శోభ, యం.డి. రాజమహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ



**రాయికల్ ఏప్రిల్ 18 చట్టం :** హిందూ సమ్మేళన కరపత్రాన్ని నాగారం ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం హిందూ సమ్మేళన సమితి గౌరవాధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ కట్కం రవి, అధ్యక్షులు ఎనుగందుల రమేష్ ప్రధాన కార్యదర్శి దాసరి గంగాధర్ మరియు కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. స్థానిక శిశు మందిర్ లో ఏప్రిల్ 28 మంగళవారం నాడు సాయంత్రం 5 :30 గంటల నుండి ఆధ్యాత్మిక మహోత్సవ కార్యక్రమం జరుపుతున్నట్లు తెలిపారు. ఈ హిందూ సమ్మేళన కార్యక్రమానికి భగవద్గీత ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ స్వామి అనుగ్రహం భాషణం చేస్తారని అన్నారు. తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణ రెడ్డిలు సనాతన ధర్మం గూర్చి మార్గదర్శనం చేస్తారని, అలాగే శ్రీగోపూజ, సామూహిక శ్రీహనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుందని తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా సకుటుంబ సపరివార సమేతంగా తరలిరావాలని కోరారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ వ్యవస్థ కలదని తెలిపారు. వేలాదిగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన సమితి బాధ్యులు తెలిపారు.

## కొదురుపాక బస్టాండ్ వద్ద చల్లటి నీటి పంపిణీ



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 18,( చట్టం బ్యూరో) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామంలోని బస్టాండ్ వద్ద ప్రజలకు ఉపశమనంగా చల్లటి తాగునీటిని పంపిణీ చేశారు. ఈ సేవ కార్యక్రమంలో ప్రయాణికులు, గ్రామస్తులు నీటిని స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల లక్ష్మారెడ్డి, జనగాం లక్ష్మణ్, పెంతల బాల్ రెడ్డి, కొనకటి తిరుపతి, గూడ రాజు, అనుముల సాయి, గూడ కిషన్, ఆవుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి ని మర్యాదపూర్వకంగా కలసిన న్యాయవాదులు

**హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి రేణుక యార**




**ధర్మపురి నియోజకవర్గం 18 (చట్టం):** జగిత్యాల జిల్లా ధర్మపురి కోరుట్లలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి రేణుక యార, నీ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ధర్మపురి బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామడుగు రాజేష్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్,ఐఎల్‌పీఎ జిల్లా కార్యదర్శి జాజాల రమేష్, న్యాయవాది బత్తిని ఇంద్రకరణ్, మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ధర్మపురిలో శాశ్వత కోర్టు భవనం ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని విన్నవించారు.


## వ్యక్తి అనుమానాస్పద మృతి



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఏప్రిల్ 18 చట్టం ప్రతినిధి :** మండలంలోని వడ్లమానుకు చెందిన రెడ్డి సులేమాన్ రాజు(40) కృష్ణాజిల్లా ఉప్పులూరు వద్ద ఉన్న ఏలూరు కాలవలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం సులేమాన్ రాజు విజయవాడ లోని ఓ ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఉద్యోగరీత్యా యధావిధిగా ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. అయితే తన తల్లి విజయవాడలోఉన్న వ్యక్తి దగ్గర కోర్టుకు సంబంధించిన పేపర్ లు ఉన్నాయి అని చెప్పడంతో వ్యక్తి దగ్గరనుండి పేపర్లు తీసుకొని తిరిగి ప్రయాణమయ్యాడు. నెక్కలం గొల్లగూడెం వద్ద ఉన్న కూల్ డ్రింక్ దుకాణం వద్ద కొంచెం సేపు ఆగాడు. ఆ తర్వాత నుండి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంది, వ్యక్తి కూడా అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు ఆందోళన చెంది సులేమాన్ రాజు కోసం వెతకగా నెక్కలం గొల్లగూడెం వద్ద కూల్ డ్రింక్ దుకాణం వద్ద ఉన్న సీసీ కెమెరా దృశ్యాలు కనిపించాయి. అక్కడినుండి ఆ వ్యక్తిని ఎవరు తీసుకెళ్లారు అనే వివరాలు లభించలేదు. శనివారం ఉదయం ఉప్పులూరు వద్ద ఉన్న ఏలూరు కాలవలో సులేమాన్ రాజు మృతదేహం లభ్యమయింది. రాజు మృతదేహంపై గాయాలు ఉండటం తో పాటు , ద్విచక్ర వాహనం లో ఉన్న కోర్టుకు సంబంధించిన పేపర్లు కూడా అదృశ్యం అవ్వడంతో సులేమాన్ రాజు ను ఎవరైనా హత్య చేశారా అని అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, కుమార్తె,కుమారుడు ఉన్నారు.

## లండన్‌లో "జగిత్యాల కెసిఆర్ సభ" పోస్టర్ ని ఆవిష్కరించిన మాజీ ఎంపీ సంతోష్ కుమార్

**- ప్రజలంతా కెసిఆర్ సందేశం కోసం ఎదురుచూస్తున్నారు, ఎన్నారై బీఆర్ఎస్ యూకే**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 18,( చట్టం బ్యూరో) :** ఈ నెల 20న జగిత్యాలలో కెసిఆర్ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్న సందర్భంగా ప్రజలంతా భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపునిస్తూ ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో లండన్ పర్యటనలో ఉన్న మాజీ ఎంపీ మరియు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్ కుమార్ "జగిత్యాల కెసిఆర్ సభ" పోస్టర్ ని ఆవిష్కరించారు. ప్రజలంతా కెసిఆర్ గారి సందేశం కోసం ఎదురుచూస్తున్నారని, అలాగే ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసి.. బీఆర్ఎస్‌లో చేరుతున్న జీవన్ రెడ్డి గారికి ఎన్నారైల పక్షాన ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మరియు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్ కుమార్, ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవ, ఉపాధ్యక్షులు రవి రేతినేని, సత్యమూర్తి చిలుముల, ఎన్నారై బీఆర్ఎస్ యూకే సీనియర్ నాయకులు రమేష్ ఎసెంపెల్లి మరియు గణేష్ కుప్పాల తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో మరోసారి ఎన్నికల సందడి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా /ఏప్రిల్ 18,( చట్టం బ్యూరో):** మే నెలలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం.. ఓటర్ల జాబితా ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన ఎన్నికల కమీషన్.. ఈనెల 23న లోపు ముసాయిదా జాబితా సిద్ధం చేసి ప్రచురించాలని అధికారులకు ఆదేశించిన ఈసీ..

## ఘనంగా యూకేజీ, ఎల్కేజీ విద్యార్థులకు కిండెన్ గార్డెన్ ప్రోగ్రాం

- **కరస్పెండెంట్ బిడారి సతీష్,**
- **అతి తక్కువ ఫీజు తో నాణ్యమైన విద్య ను అందిస్తున్నాం కరస్పాండెంట్ బిడారి సతీష్**



**వెల్గటూర్,ఏప్రిల్ 18 (చట్టం):** మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో శనివారం రోజున ఎల్కేజీ విద్యార్థులకు కిండర్ గార్డెన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. యూకేజీ విద్యార్థులు ఉన్నత బాలవిహార్ తరగతి ముగించుకుని ఒకటో తరగతి వెళుతున్న సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వరుసగా జవహర్ నవోదయ పాఠశాలో సీటు సాధిస్తున్న ఏకైక విద్య సంస్థ అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యనందిస్తున్న ఏకైక పాఠశాల శ్రీ చైతన్య పాఠశాల అని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో అబాకస్ వేదిక్ గణితం ను పిల్లలకు అందిస్తున్న ఏకైక పాఠశాల శ్రీ చైతన్య అని తెలిపారు. తదనంతరం ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు తరగతి ఉపాధ్యాయులు సర్టిఫికెట్. అబాకస్, వేదిక్ గణితం లో మెరిట్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ ,సిల్వర్ మెడల్ అబాకస్ అండ్ వేదిక్ గణిత ఉపాధ్యాయులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, వనజ, నవ్య, అనూష,సాహితి, కార్తిక, స్వప్న, సువర్ణ, శిరీష, మానస, శిరీష,అనిత, కీర్తి, ఆండాళ్ రజిత, కళ్యాణి, సంధ్య, మల్లీశ్వరి, రజిత, అంజలి, మంజు భార్గవి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నెలకొరిగిన బహుజన విప్లవ కెరటం ....

- కన్నం రఘున్న గారి మరణం బహుజన సమాజానికి తీరని లోటు ....
- రేపు ఉదయం రామన్నపేట లో అంత్యక్రియలు



శ్రీ కన్నం రఘు గారు

**బోయిన్ పల్లి మండలం / ఏప్రిల్ 18,( చట్టం న్యూస్) :** బహుజన్ సమాజ్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి తరం నాయకుడు ఎందరో నాయకులను తయారు చేసిన గొప్ప నాయకులు కాన్షిరాం గారి తో నడిచిన గొప్ప వ్యక్తి రాళ్ల రామన్నపేట మాజీ సర్పంచ్ కన్నం రఘున్న గారి మరణం బహుజన సమాజానికి తీరని లోటు.... 1989 లో బహుజన్ సమాజ్ పార్టీ ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి తీసుకువచ్చి ఎందరో బహుజన ఉద్యమ కారులను తయారు చేసిన గొప్ప నాయకుడు గా పేరు గాంచి బహుజన్ సమాజ్ పార్టీ ని ఒంటి చేత్తో నడిపించి ఎన్నో ఉద్యమాలను నడిపించి కాన్షిరాం గారితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నడిచిన గొప్ప నాయకుడుగా అయన పేరు పొందారు..ముందు నుంచే బహుజన ఉద్యమాలను వంటపట్టించుకోని రాళ్ల రామన్నపేట సర్పంచ్ గా పనిచేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఎందరి మదిలోనో నిలిచిన గొప్ప నాయకుడు కన్నం రఘున్న గారు. బహుజన ఉద్యమాలకు కర్త కర్మ క్రియ గా వ్యవహరించి ఎందరో నాయకులను తీర్చి దిద్దిన నాయకుడు..

అయన మరణం ఈ నాటి బహుజన సమాజానికి తీరని లోటు....

అయన అంత్యక్రియలు రేపు ఉదయం రాళ్ల రామన్నపేట లో నిర్వహించబడుతాయని బహుజన ఉద్యమ కారులు అందరు విచ్చేసి అయన ఆత్మకు శాంతి చేకూర్చగలరని కోరుచున్నాము.

# మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడం దురదృష్టకరం

**బిజెపి నాయకులు మామిడిపెల్లి ప్రసాద్,**



**వెల్గటూర్, ఏప్రిల్ 18 (చట్టం,):** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు వ్యతిరేకించడం దురదృష్టకరమని బిజెపి ఎండపల్లి మండల నాయకులు మామిడిపెల్లి ప్రసాద్,ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించి 50% సీట్లు పెంచి చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలని రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెడితే కాంగ్రెస్,దాని మిత్రపక్షాలు తమ వక్రబుద్ధిని ప్రదర్శించి మహిళలపై వారి చిత్తశుద్ధిని బయటపెట్టాయన్నారు. మహిళా సాధికారత గురించి కాంగ్రెస్ నాయకులు వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం తప్ప, మహిళా సాధికారతపై వారికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్,దాని మిత్రపక్షాలకు మహిళా లోకం చేతుల్లో సరైన గుణపాఠం తప్పదని ప్రసాద్,హెచ్చరించారు.

# తిరుమలాపూర్‌లో ఘనంగా 'పోషణ్ పక్వాడా' వేడుకలు



**ధర్మపురి, నియోజకవర్గం (18): చట్టం :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ (పి డి) మొదటి అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ్ పక్వాడా' (పోషణ పక్షోత్సవాలు) కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం తదితర కార్యక్రమాలను కన్నుల పండువగా జరిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓవీర లక్ష్మి, సూపర్ వైజర్ జానకి, గ్రామ సర్పంచ్ కాశ అంజలి, గంగాధర్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, మరియు ఎదిగే చిన్నారులకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, దాని ప్రాముఖ్యతను వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని వారు సూచించారు. ఈ వేడుకల్లో అంగన్వాడీ టీచర్లు ఎండి. లాల్ బి, కె. హరిత, ఆశా కార్యకర్తలు వసంత, ఉమా, మంగ, లతో పాటు ఆయాలు, బాలింతలు, గర్భిణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరి సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఆర్టీఐ బోర్డులు ఏర్పాటు చేయాలి



**కొడిమ్యాల, ఏప్రిల్ 18(చట్టం) :** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం -2005 బోర్డులు ఏర్పాటు చేయాలని జగిత్యాల జిల్లా ఆర్టీఐ అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ శనివారం కొడిమ్యాల తహశీల్దార్ నరేష్ కు వినతిపత్రం అందజేశారు. బోర్డులో సంబంధిత అధికారుల పేర్లు పెట్టాలని, దరఖాస్తుదారులు అడిగిన సమాచారం 30 రోజుల్లో ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.

# ఆవుపై దాడి చేసి చంపిన పెద్దపులి

### పోలవరం ప్రాంతంలో తొలగని భయాందోళన

ఏలూరు,ఏప్రిల్18(ఆర్ఎన్ఎ): పోలవరం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం కలకలం రేపుతోంది. ప్రాజెక్ట్ సమీపంలోని పాత చేగొండపల్లి గ్రామం వద్ద ఒక ఆవుపై పులి దాడి చేసి చంపిన ఘటన స్థానికంగా భయాందోళనకు దారితీసింది. ఆవు మృతదేహాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు పరిశీలించగా, అక్కడ పులి పాదముద్రలను గుర్తించారు. ఈ నేపథ్యంలో పులి కదలికలను పర్యవేక్షించేందుకు అటవీశాఖ సిబ్బంది ఘటన చోటుచేసుకున్న ప్రాంతంలో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. పులి ఏ దిశగా సంచరిస్తోందో తెలుసుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పులి సంచారం కారణంగా గ్రామస్తులు, అలాగే పోలవరం ప్రాజెక్ట్ కార్మికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి సమయంలో బయటకు రావద్దని, పశువులను సురక్షితంగా ఉంచాలని అటవీశాఖ అధికారులు సూచించారు. అలాగే పరిస్థితిని నిశితంగా గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

- బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం
- చిత్తశుద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి
- అందుకు ఇండి కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది
- బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదురుదెబ్బలు తప్పవు
- తెలుగు దేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,ఏప్రిల్18 :** మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకో వాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య

- పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు
- ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు
- రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు
- రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కెటిఆర్
- జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ ఏర్పట్లు పరిశీలన



**జగిత్యాల,ఏప్రిల్18 :** బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత్ – పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ జగిత్యాలలో సభ ఉంటే మేడి గడ్డలో రేవంత్ సభ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు. రేవంత్ హైట్‌లో చిన్న అనుకున్న. కానీ రేవంత్‌ది చిన్న మెదడని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే హై బ్రిడ్, క్రాస్ బ్రిడ్ ఎమ్మెల్యేనా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ సభ విజయవంతమవుతుందని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈనెల 20న కేసీఆర్ సాయంత్రం 5,30 నిముషాలకు చేరుకుంటారని వివరించారు. సుమరు గంట సేపు కేసీఆర్ సభ ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

# రెండోవిడత రైతుభరోసా విడుదలకు సిద్ధం

**20న కాటారాం సభలో విడుదల చేయనున్న రేవంత్**

హైదరాబాద్,ఏప్రిల్18 : తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రైతు భరోసా'పథకం రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు పెట్టుబడి సాయం అందనుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. వానాకాలం సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సీఎం నిర్ణయించారు. భూపాలపల్లి జిల్లా కాటారంలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదును జమ చేయనున్నారు. రెండో విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్రంలోని మెజారిటీ రైతులకు లబ్ది చేకూరనుంది. ప్రతి ఎకరానికి రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందనుంది. ఈ విడతలో 45,11,947 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.50 కోట్ల ఎకరాలకు ఈ సాయం వర్తించనుంది. ప్రభుత్వం రైతు భరోసా కోసం భారీగా నిధులను వెచ్చిస్తోంది. దీనికి సంబంధించిన గణాంకాలు కింది విధంగా ఉన్నాయి. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3,590 కోట్లను రైతుల ఖాతాల్లో సక్సెస్‌ఫుల్‌గా జమ చేసింది. 20వ తేదీన రూ. 5,653 కోట్లు జమ కానున్నాయి. మొత్తం 73 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది. మిగిలిన రైతుల కోసం మూడో విడత నిధులను విడుదల చేయడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించింది. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో ఈ నగదు అందడం వల్ల రైతన్నలకు వడ్డీ వ్యాపారుల భారం తప్పుతుంది. నిధులు సకాలంలో అందడం వల్ల అన్నదాతలు సాగు పనులను వేగవంతం చేసే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చే క్రమంలో రైతు భరోసా నిధుల విడుదలకు ప్రాధాన్యం ఇస్తోంది. కాటారం సభ వేదికగా జరగనున్న ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ రంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపనుంది.

# మహిళా బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం

### సమాఆనం చెప్పకోలేని స్థితిలో విపక్షాలు

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు

న్యూఢిల్లీ,ఏప్రిల్18 : నియోజకవర్గాల పునర్విభన బిల్లు, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ బిల్లులను అడ్డుకోవడం చారిత్రాత్మక తప్పిదమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోతాయని విమర్శించారు. శనివారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ బిల్లులను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ప్రజలకు ఇండియా కూటమి నేతలు చెప్పలేకపోయారని పేర్కొన్నారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి అన్యాయం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. 50 శాతం సీట్లు పెంచాల్సిన అవసరం ఉందని చెప్పామని, ఈ విషయంపై అన్ని పార్టీలతో తాము మాట్లాడామని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. లోక్‌సభలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వాళ్లకు తెలియజేసే ప్రయత్నం చేశామని తెలిపారు. ఈ బిల్లులపై కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఒక పార్టీకి సంబంధించిన అంశం కాదని చెప్పిందని అన్నారు. ఇండియా కూటమి నేతలు కుట్ర చేసి మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల బిల్లును అడ్డుకున్నారని ఆగ్రహించారు. కాంగ్రెస్ అనేకసార్లు మహిళా రిజర్వేషన్ బిల్లులో ద్వంద్వ వైఖరి అవలంబించిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇప్పటి వరకు 7 సార్లు బిల్లు పాస్ కాకుండా అడ్డుకుందని కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఃయోజకవర్గాల పునర్విభజన జరగాలని గతంలో చేసిన చట్టంలోనే ఉందని, దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరిగేలా మంచి ఫార్ములాను మోదీ తీసుకొచ్చారని అన్నారు. కానీ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ చారిత్రక తప్పిదం చేసిందన్నారు. వరుసగా ఎన్నికల్లో ఓడిపోతున్నామనే నిరాశ, నిస్పృహ కాంగ్రెస్‌లో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. మహిళలు, దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరిగే బిల్లును అడ్డుకొని విపక్షాలు తప్పు చేశాయన్నారు. రాజకీయాల్లోకి రావాలనుకునే మహిళల ఉత్సాహంపై నీళ్లు చల్లారు. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌ను కూడా అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడారు. ప్రధాని మోదీని జాదుగర్ అంటూ అవమానించారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

# మహిళా బిల్లుపై నిరసనలకు పిలుపు

### బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు గృహనిర్బంధం

**హైదరాబాద్,ఏప్రిల్18 :** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పిలుపునివ్వడంతో శనివారం ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గుహ నిర్బంధం చేశారు. లోక్ సభలో శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ సిద్ధమైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. మరోవైపు పోలీసులు తనను నిర్బంధించడంపై ఆయన ఆగ్రహించారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టేది లేదని రాంచందర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరికి నిరసనగా ఈరోజు దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు. పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేశారని, అయినా తమ పార్టీ శ్రేణులు, నాయకులు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తారని హెచ్చరించారు. దేశంలో ఇంకా రాచరిక పాలన కావాలని కాంగ్రెస్ భావిస్తోందని మండిపడ్డారు. ఒక్క ముస్లిం సమాజానికి మేలు చేసేందుకు ఈ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు, తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలని అన్నారు.

# ఉత్తరప్రదేశ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 15 జిల్లాలను కవర్ చేసే రెండు మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం

**ఇండియన్ రైల్వే నెట్‌వర్క్‌కు సుమారు 601 కి.మీ పెంపు**

ఈ ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ. 24,815 కోట్లు. 2030–31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యం.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ, రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన రెండు ప్రాజెక్టులకు మొత్తం రూ. 24,815 కోట్ల వ్యయంతో ఆమోదం తెలిపింది.

ఈ ప్రాజెక్టుల ద్వారా రైల్వే లైన్ సామర్థ్యం పెరిగి, రవాణా సౌలభ్యం మెరుగుపడటంతో పాటు ఆపరేషనల్ ఎఫిషెన్సీ మరియు సేవల నమ్మకత్వం పెరుగుతుంది. మల్టీ–ట్రాకింగ్ ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని తగ్గించి రైల్వే కార్యకలాపాలను సులభతరం చేస్తాయి.


ఈ ప్రాజెక్టులు ప్రధాని "ఆత్మనిర్భర్ భారత్" దృష్టికోణానికి అనుగుణంగా ప్రాంతీయ అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుకు దోహదపడతాయి.


ౡవీ–గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ ప్రకారం, మల్టీ–మోడల్ కనెక్టివిటీ మరియు లోజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంచేందుకు సమగ్ర ప్రణాళికతో ఈ ప్రాజెక్టులు రూపొందించబడ్డాయి.

ఈ రెండు ప్రాజెక్టులు ఉత్తరప్రదేశ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 15 జిల్లాలను కవర్ చేస్తూ, ఇండియన్ రైల్వే నెట్‌వర్క్‌కు సుమారు 601 కి.మీ మేర పెంపు కలిగిస్తాయి.

ఈ ప్రాజెక్టులు దుధేశ్వర్‌నాథ్ ఆలయం, గర్ముక్తేశ్వర్ గంగా ఘాట్, అమ్రోహాలోని దర్గా షా విలాయత్ జామా మస్జిద్, సీతాపూర్‌లోని నైమిశారణ్యం, అన్నవరం, అంతర్వేది, ద్రాక్షారామం వంటి పర్యాటక ప్రదేశాలకు రైల్వే కనెక్టివిటీ మెరుగుపరుస్తాయి.

బొగ్గు, ఆహార ధాన్యాలు, సిమెంట్, పెట్రోలియం ఉత్పత్తులు, ఇనుము–ఉక్కు, ఎరువులు, చక్కెర, రసాయనాలు వంటి సరుకుల రవాణాకు ఈ మార్గాలు కీలకం. రైల్వేలు పర్యావరణానికి అనుకూలమైన రవాణా విధానం కావడంతో, $CO_2$ ఉద్గారాలను 180.31 కోట్ల కిలోల మేర తగ్గించి, 7.33 కోట్ల చెట్ల నాటినంత ప్రయోజనం కలిగిస్తాయి.




**రాజమండ్రి (నిడదవోలు) -- విశాఖపట్నం (దువ్వాడ) 3వ మరియు 4వ లైన్ (198 కి.మీ)**

- ఇది హౌరా -- చెన్నై హై డెన్సిటీ నెట్‌వర్క్‌లో భాగం
- ఈ ప్రాజెక్టు నాలుగు లైన్ల విస్తరణలో భాగం
- ఈ మార్గం ఈస్ట్ గోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల గుండా వెళుతుంది
- విశాఖపట్నం ఆస్పిరేషనల్ జిల్లా గా గుర్తింపు పొందింది
- విశాఖపట్నం, గంగవరం, మచిలీపట్నం, కాకినాడ పోర్టులకు కనెక్టివిటీ అందిస్తుంది
- ఈ మార్గం తూర్పు తీరంలో అత్యంత రద్దీగా ఉండే ఫ్రైట్ కారిడార్‌లలో ఒకటి
- ప్రస్తుతం 130% సామర్థ్య వినియోగంతో రద్దీ సమస్యలు ఉన్నాయి
- గోదావరి నదిపై 4.3 కి.మీ రైలు వంతెన, 2.67 కి.మీ వియాడక్ట్, 3 బైపాస్‌లు నిర్మాణం
- కొత్త మార్గం 8 కి.మీ తక్కువగా ఉండి ప్రయాణ సమయం తగ్గిస్తుంది
- అన్నవరం, అంతర్వేది, ద్రాక్షారామం వంటి పుణ్యక్షేత్రాలకు ప్రయోజనం
- అదనంగా 29.04 మిలియన్ టన్నుల సరుకు రవాణా సామర్థ్యం
- అంచనా వ్యయం: రూ. 9,889 కోట్లు
- ఉపాధి: 135 లక్షల మాన్–డేస్
- $CO_2$ తగ్గింపు: 51.49 కోట్ల కిలోలు (2.06 కోట్ల చెట్ల సమానం)
- ప్రతి సంవత్సరం లోజిస్టిక్స్ ఖర్చు తగ్గింపు: రూ. 1,150.56 కోట్లు

**ప్రధానమంత్రి రైల్వే దృష్టి**

- 2026–27 ఆర్థిక సంవత్సరానికి రికార్డు స్థాయిలో రూ. 2,65,000 కోట్ల బడ్జెట్
- 1600 కంటే ఎక్కువ లోకోమోటివ్‌లు తయారీ -- అమెరికా, యూరప్ కంటే ఎక్కువ
- 2026 నాటికి 1.6 బిలియన్ టన్నుల సరుకు రవాణాతో ప్రపంచంలో టాప్ 3లో స్థానం
- ఆస్ట్రేలియా, యూకే, సౌదీ అరేబియా, ఫ్రాన్స్ వంటి దేశాలకు మెట్రో కోచ్‌లు, బోగీలు ఎగుమతి.

# పోచంపల్లిలో ఘనంగా భూదానోద్యమ వజ్రోత్సవాలు

- **వెదిరే రామచంద్ర రెడ్డి క్యాన్స విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న**
- **శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్, ఎమ్మెల్యే కుంభం**





**భూధాన్ పోచంపల్లి ; ఏప్రిల్ 18 (చట్టం ప్రతినిధి)** : దేశంలోని భూమిలేని పేదలకు భూమి దక్కేలా చేసిన భూదాన ఉద్యమానికి నాంది పలికిన పోచంపల్లి ఎంతో పవిత్రమైన ప్రదేశమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని వినోబా మందిరంలో భూదాన వజ్రోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఆర్థిక అసమానతలు తొలగించడానికి వినోబాభావే చేసిన ఆలోచనకు ముందడుగు వేసిన ప్రథమ భూధాత వేదిరే రామచంద్రారెడ్డి చేసిన సేవా తత్తరత చరిత్రలో నిలిచి పోతుందన్నారు . 1951 ఏప్రిల్ 18 న వారు చేసిన ఆలోచనతో నేడు దేశవ్యాప్తంగా ఎన్నో లక్షల మంది లబ్ధి చేకూరేలా చేసిందన్నారు . భూదానోద్యమంతో పోచంపల్లికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందన్నారు పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఆనాడు ఎంతో సహృదయంతో చేపట్టిన భూదానోద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు . భూదానోద్యమానికి నాంది పలికిన పవిత్ర ప్రదేశాన్ని సందర్శించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు . భూమి ఉన్నంత వరకు పోచంపల్లి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు . ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం సమానత్వానికి భూదానోద్యమం ఎంతో దోహద పడిందన్నారు . ప్రధాన కూడలిలో ప్రథమ భూదాత వేధిరే రామచంద్రారెడ్డి క్యాన్స విగ్రహాన్ని విగ్రహాన్ని ఆవిష్కరించారు . వినోబా మందిరంలో వజ్రోత్సవాలను పురస్కరించుకొని సర్వమత ప్రార్ధనలు చేశారు . శివరాంపల్లి నుండి పోచంపల్లికి ఈనెల 16 నుండి పాదయాత్ర చేపట్టిన వారిని ఘనంగా సన్మానించారు . వినోబా సేవ ఆశ్రమం వ్యవస్థాపకుడు రమేష్ భయ్యా ఉత్తర ప్రదేశ్ నుండి పాదయాత్రగా వచ్చి సభకు హాజరయ్యారు . కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కరరావు , ఆర్డిఓ శేఖర్ రెడ్డి , పురపాలిక కమిషనర్ అంజన్ రెడ్డి , పురపాలిక చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ,జాతీయ సర్వోదయ మండలి అధ్యక్షుడు వేదిరే అరవింద రెడ్డి , తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షుడు తోలుపునూరి కృష్ణ గౌడ్ , పురపాలిక వైస్ చైర్మన్ కొయ్యడ రజని, తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి , పోతగళ్ల దానయ్య , కరగల్ల కుమార్ , కొమ్ము లక్ష్మణ్ పాల్గొన్నారు .

# తూర్పు కనుమల్లో ఈస్ట్ కోస్ట్ రైల్వే రికార్డు స్థాయి టన్నెలింగ్ విజయాలు సాధించింది




ఈస్ట్ కోస్ట్ రైల్వే, తూర్పు కనుమల కఠినమైన భౌగోళిక పరిస్థితుల్లో 2025--26 ఆర్థిక సంవత్సరంలో ఐదు సొరంగాలను విజయవంతంగా పూర్తి చేసి, రైల్వే మౌలిక వసతుల అభివృద్ధిలో కీలక మైలురాయిని నమోదు చేసింది. ఇది టన్నెలింగ్ చరిత్రలో అత్యంత ఉత్పాదక సంవత్సరాలలో ఒకటిగా నిలిచింది.

తాజా విజయంగా, వాల్టేర్ డివిజన్‌లోని కోరాపుట్--సింగపూర్ రోడ్ డబ్లింగ్ ప్రాజెక్టులో సికర్పై--కేయుట్‌గుడా సెక్షన్‌లో టన్నెల్ నెం.30 (1,043 మీటర్లు)ను 2026 ఏప్రిల్ 14న పూర్తి చేశారు. ఈ సొరంగం 5 డిగ్రీల కర్వ్‌పై నిర్మించబడింది. రెండు వైపుల నుంచి త్రవ్వకం చేపట్టి, 100% సమాంతర సమీకరణ ఖచ్చితత్వంతో పూర్తి చేయడం ద్వారా ఉన్నత స్థాయి ఇంజనీరింగ్ నైపుణ్యం, ఆధునిక సర్వే టెక్నాలజీ, కఠిన పరిస్థితుల్లో సమర్థవంతమైన అమలు ప్రతిబింబించింది. ఇదే సంవత్సరంలో ఖుర్దా రోడ్--బలాంగీర్ కొత్త లైన్ ప్రాజెక్టులో కూడా గణనీయమైన పురోగతి నమోదైంది. ఈ ప్రాజెక్టులో అత్యంత పొడవైన టన్నెల్ ౦-4 (4,185 మీటర్లు) మరియు ౦-2 (1,775 మీటర్లు) విజయవంతంగా పూర్తి అయ్యాయి. ఇవి కలిపి దాదాపు 6 కిలోమీటర్ల సొరంగ నిర్మాణాన్ని కలిగి ఉన్నాయి. అదనంగా, 2025 జూలైలో టన్నెల్ ౦-5 మరియు ౦-6 (ప్రతి ఒక్కటి 250 మీటర్లు) పూర్తి కాగా, 2025 నవంబర్‌లో టన్నెల్ ౦-7 (1,975 మీటర్లు)ను కూడా విజయవంతంగా పూర్తి చేశారు.

మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 7,051 మీటర్ల సొరంగ త్రవ్వకం పూర్తి కాగా, 2,475 మీటర్ల సొరంగాలు లైనింగ్ మరియు అనుబంధ పనులతో పూర్తయ్యాయి. కోరాపుట్--రాయగడ, కోరాపుట్--సింగపూర్ రోడ్ మార్గాల్లో కూడా కీలక పురోగతి సాధించారు. ఈ టన్నెలింగ్ విజయాలు తీర ప్రాంతం మరియు పశ్చిమ ఒడిశా మధ్య కనెక్టివిటీని మెరుగుపరచడంలో, ప్రయాణికులు మరియు సరుకు రవాణా సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా గిరిజన మరియు దూర ప్రాంతాలను ప్రధాన ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేయడంలో ఇవి దోహదపడతాయి. ఈ ప్రగతి ఈస్ట్ కోస్ట్ రైల్వే యొక్క కట్టుదిట్టమైన ప్రణాళిక, లక్ష్యసాధన దృక్పథం, మరియు సహజ అడ్డంకులను అధిగమించే సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది.

# టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం...

**టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి**








**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఎప్రిల్ 18,(చట్టం న్యూస్) :** ప్రపంచ కాలేయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ లో జర్నలిస్ట్ లకు, వారి కుటుంబసభ్యులకు, బందు, మిత్రులకు టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి తెలిపారు.ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం అయ్యే ఈ.. ఉచితవైద్యశిబిరాన్ని విజయ్ గ్యాస్ట్రో అండ్ లివర్ క్లినిక్ వారి సహకారంతో టియుడబ్ల్యూజే (ఐజేయు) నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజీస్ట్ డాక్టర్ విజయ్ రాంపల్లి తోపాటు పలువురు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహిస్తారని వారు తెలిపారు. ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా లివర్ పనితీరు, కొవ్వుశాతం, భవిష్యత్తు ప్రమాదాలను తెలిపే సుమారు రూ.7వేల రూపాయల విలువైన ఫైబ్రోస్కాన్ పరీక్ష ను ఈ..శిబిరంలో పూర్తి ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజీస్ట్ డాక్టర్ రాంపల్లి విజయ్ మాట్లాడుతూ ఫైబ్రోస్కాన్ పరీక్ష చేయించుకునేవారు,పరీక్షకు నాలుగుగంటల ముందునుంచి ఏమి తినకుండా ఉండాలని సూచించారు.

# రోడ్లపై మక్కలు, వడ్ల పంటలను ఆరబెట్టకండి

**రాయికల్ ఏప్రిల్ 18 చట్టం :** మండలంలోని బోర్నపల్లి గ్రామంలో గోదావరి బ్రిడ్జి పైగానీ,మెయిన్ రోడ్డుపైగానీ మొక్కజొన్న కంకులు, మక్కలు, వడ్లు తదితర పంటలను ఆరబెట్టరాదని పోలీసు అధికారులు రైతులకు హెచ్చరించారు. ఈ మేరకు రాయికల్ పోలీసు హెడ్ కానిస్టేబుల్ రమణ, ఆర్ అండ్ బి ఏఈ బి సంజయ్ రైతులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు.

రోడ్లపై పంటలు ఆరబెట్టడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని, ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని వారు తెలిపారు. ఇప్పటికే పలుమార్లు సూచనలు చేసినప్పటికీ కొంతమంది రైతులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఎవరు నిబంధనలు అతిక్రమించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొడిపెల్లి రాజవ్వ, ఉపసర్పంచ్ భూమేష్, మాజీ సర్పంచ్ లత రాజు, నాయకులు ఆంజనేయులు, రైతులు మల్యాల కిరణ్, కొత్త భూమేష్, తేజ, కొత్త రాహుల్, సీహెచ్ రామారావు, వాలే కృష్ణ,నాందేవ్,మల్లేశం, లక్ష్మయ్య,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గౌడ్‌ల జనాభాను తక్కువ చూపించిన లెక్కలపై గౌడ కులస్థులు ముక్త కంఠంతో ప్రశ్నించాలి

గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 18 ,(చట్టం బ్యూరో) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో గౌడ కులస్థుల జనాభాను తక్కువ చూపించడంపై గౌడ కులస్థులు ముక్త కంఠంతో ప్రశ్నించాలని జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టులోని గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ గౌండ్ల ఆడబిడ్డ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ నిత్యాన్నధానం సత్రం ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో పల్లెల్లో ప్రతి గ్రామంలో గౌడ్ లు అత్యధిక సంఖ్యలో ఉంటారు. గౌడ కులస్థులు లేని గ్రామం దాదాపు ఉండదు. అన్ని కులాలతో గౌడ కులం సమ ఉజ్జిగా ఉంటు అన్ని కులాలతో మమేకంగా ఉండటంతో పాటు మంచి ఉన్నత స్వభావంతో గ్రామాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూ ఉంటారు. రాజకీయంగా ఎన్నికల్లో పోటి చేసే ప్రతి పార్టీ అభ్యర్థులు గౌడ కులస్థుల మద్దతు కోరుతారు. బీసి కులాలలో అగ్రకులంగా గౌడ కులం ఉంటుంది. రాజకీయంగా సామాజికంగా ఎదుగుతూ అగ్రకులాలతో అన్ని రంగాలలో పోటీ పడుతూ ప్రత్యేక హోదాను పొందుతున్న కులం గౌడ కులమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి గౌడ కులం ఎంతో శ్రమించిందని అన్నారు. గ్రామాల్లోని కల్లు మండువాల వద్దకు రాజకీయ నాయకులు పోయి ఓట్లు అభ్యర్థించి వారి మద్దతుతో అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు సమగ్ర సర్వేలో కులగణనలో గౌడ కులాన్ని 16,30,187 గా 4.6% శాతంగా మాత్రమే చూపించి తప్పుడు లెక్కలు తెలిపారని అన్నారు. ఈ తప్పుడు సర్వేను అన్ని రాజకీయ పార్టీల గౌడ నాయకులు, గౌడ కుల సంఘాల నాయకులు, గౌడ ఉద్యోగులు, గౌడ విద్యార్థులు, గౌడ కులస్తులు అందరు ముక్త కంఠంతో ప్రశ్నించి వ్యతిరేకించి సమగ్ర సర్వేను సక్రమంగా చేసి సవరించి సరియైన లెక్కలు చూపించాలని డిమాండ్ చేయాలని కోరారు. గౌడ కులం ఎదగకుండా చేయాలని చూస్తున్నారని అన్నారు.అన్ని కులాలలో గౌడ కులాన్ని తక్కువ చేసి చూపించడం చూస్తుంటే గౌడ కులస్థులు చేతులు ముడుచుకొని కూర్చోరని ఐక్యతతో పోరాడుతారని హెచ్చరించారు.

# అయితుపల్లి ఘనంగా 'పోషణ్ పక్వాడా' వేడుకలు








**పెగడపల్లి,ఏప్రిల్ 18 (చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని అయితుపల్లి గ్రామంలో రెండు, మూడు అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ్ పక్వాడా' (పోషణ పక్షోత్సవాలు) కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా , అక్షరాభ్యాసం తదితర కార్యక్రమాలను కన్నుల పండువగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ , అరవింద,సూపర్ వైజర్ సుభద్ర , గ్రామ సర్పంచ్, మేకల అంజమ్మ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ, మంజుల,వార్డ్ మెంబర్లు, కూన కుమార్, తడగొండ పద్మ, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎదిగే చిన్నారులకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, దాని ప్రాముఖ్యతను వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని వారు సూచించారు. ఈ వేడుకల్లో అంగన్వాడీ టీచర్లు మిర్యాని , అంజమ్మ, ఆశ వర్కర్లు, నిర్మల,ఆయలు, విజయ చిన్నారుల తల్లిదండ్రులు,ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరి సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# పుట్టినరోజు వేడుక సంతృప్తి పరచలేదు



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఏప్రిల్ 18 చట్టం ప్రతినిధి :** రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఈరోజు జన్మదినం సందర్భంగా ఉదయం విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సారథి మాట్లాడుతూ ఈ పుట్టినరోజు తనకు సంతృప్తి ని ఇవ్వలేదని, పార్లమెంటులో మహిళా బిల్లు వీగిపోవడం వల్ల తనకు బాధగా ఉందని, మహిళలను శక్తివంతులుగా తీర్చిదిద్దే ఈ బిల్లు విపక్షాల వల్ల వీగిపోవటం మహిళల అభ్యున్నతిని విపక్షాలు ఎంత గౌరవిస్తున్నాయో తెలిసిందన్నారు .మహిళా సాధికారత కోసం తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని ,ఈ సందర్భంగా తెలియజేశారు .అనంతరం ఆగిరిపల్లి మండలం ఈదర అడ్డరోడ్డు నందుగల శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారి ని దర్శించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగుదేశం నాయకుడు తెచ్చిన భారీ కేకును కట్ చేసి అభిమానులను సంతోషపరిచారు అనంతరం ఆగిరిపల్లి శోభనగిరి పై వేంచేసియున్న శోభనాచల బ్యాగ్ర లక్ష్మీనృసింహస్వామి వారిని దర్శించి అర్చకుల చే వేద ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

చట్టం సాహితీ లోకం 95814 19999

## మీరజాలగలడా నా యానతి!

1.
యుగయుగాలుగ ఇంతు లెల్లరు
పతిని తన చెప్పు చేతలందు
ఉంచి తిప్పుకొనవలె ననియెడు
ఆశ ప్రాబల్యముండె గదా!

2.
కలియుగంబున నారి దాసులు
పెక్కు పెరిగెను సమత నిండెను
ధరాచక్రం రమణివాక్కును
మీర కుండని రోజులొచ్చెను

3.
మహిళ సంఘం జరుగునప్పుడు
చెప్పుకొనుచును మురియుచుందురు
శక్తి రూపులు సత్య భామలు
చదువు నేర్చిన వాణి రాగాల్

4.
మాతృ స్వామిక కుటుంబాలుగ
మారు చుండే రోజులివియే
బతుకు బండికి రెండు చక్రాలు
సతీ పతులే సత్యమిదియే!

5.
సత్యభామకు హరి విధేయులు
ప్రేమ పంచగ ప్రతి యుగంబున
స్వామి చెప్పే సత్యమిదియే
ఇంతులాజ్ఞను వీర వలదోయ్!

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య
స్కూల్ అసిస్టెంట్ తెలుగు
(టెక్కలి) శ్రీకాకుళం జిల్లా
9703483648



చట్టం సాహితీ లోకం 95814 19999

## ట్రం(టెం) పరివారం.. X... లో...!

అహంకారమా..... నీవెక్కడ ?
అణువణువునా పూసుకొని
అంతరంగంలో కొలువై వున్నాను

అహంభావమా..... నీవెక్కడ ?
మట్టి కణాల్లో మది పొరల్లో
మొదలాడుతున్నాను

ఈర్ష్య ద్వేషమా..... నీవెక్కడ ?
దేహం నిండా నింపుకొని
దండయాత్ర చేస్తున్నాను

దయ, జాలి..... నీవెక్కడ ?
యుద్ధోన్మాధం లో అసువులు
బాసిన బడిపిల్లల బతుకుల్లో వున్నాను

శాంతి ,సౌబాగ్యమా..... నీవెక్కడ ?
కరుడుగట్టిన సామ్రాజ్య వాది
అబద్ధాల నోటిలో వున్నాను

యుద్ధమా యదార్ధమా..... నీవెక్కడ ?



చమురు నిల్వలపై ఆధిపత్యం కొరకు
మధ్యప్రాచ్యంలో కొలువై వున్నాను.

శాంతి కపోతమా..... నీవెక్కడ..?
అశాంతికి నిలయమైన పాపి(కి)స్థాన్ లో
చర్చలు కొరకు బంధీనై నున్నాను.

నోబెల్ బహుమతి.....నీవెక్కడ.?
"మై ట్రూత్" లో "ట్రూత్" లేని
ట్రం(టెం)పరివారం ఃలో వున్నాను.

రచన :- వేనాప
వేంకట నారాయణ పరిమి
జి.ప.ఉ.పా.గుడిబండ
కోదాడ
98484 32533.

చట్టం సాహితీ లోకం 95814 19999

## కంద పద్యాలు



1)పరులను చులకన జేయుచు
పరుషముగా బలుక నీదు పరువు బెరుగునా?
మరియు దిగజారు స్థాయిన్
దరిమిల బాధలు మిగులును ధరణిని హుస్సేన్

భావం :
ఓ హుస్సేన్! ఇతరులను తక్కువ చేసి మాట్లాడితే నీ స్థాయి గొప్పగా ఉంటుందో లేదో తెలియదు కానీ, నీ వ్యక్తిత్వం మాత్రం తప్పకుండా దిగజారుతుంది

2)త్రోవకు మలుపులు సహజము
కావవి యంతములు నిలువ గమ్యము రాదే
జీవితము నిడుము లింతే
నవి దాటిన సుఖములుండు నవనిని హుస్సేన్

భావం:
ఓ హుస్సేన్! రోడ్డులో ఉన్న మలుపు ఆ రోడ్డుకు ముగింపు కాదు. ఆ మలుపు తిరుగక పోతే గమ్యాన్ని చేరుకోలేవు. జీవితం లో కష్టం కూడా అంతే... కష్టం అనే మలుపు దాటినప్పుడే సంతోషాల్ని పొందగలవు.

3)మన చేతిలోని ధనమును
కనగా నోటి గల మాట ఘనమే రెండున్
మనకు విలువలే పొదుపుగ
వినియోగించిన విలువలు బెరుగును హుస్సేన్

భావం :
ఓ హుస్సేన్! చేతిలోని ధనం... నోటి లోని మాట... రెండూ విలువైనవే... వాటిని పొదుపుగా వాడితేనే మనిషికి విలువ.

4)ధనికుండంభుధి వోలెను
తనవారికి తీర్చలేదు దాహంబెపుడున్
చిన బావిగ గుణవంతుడు
జనముల దప్పికను దీర్చు చక్కగ హుస్సేన్

భావం :
ఓ హుస్సేన్! ధనవంతుడు సముద్రం లాంటివాడు. ఒక్కరి దాహం కూడా తీర్చలేడు. గుణవంతుడు బావిలాంటోడు. ఊర్లో అందరి దాహం తీరుస్తాడు.

5) గదమాయించిన మాటలు
మదికిన్ బాధ కలిగినను మౌనము మేలౌ
మదమును గల్గిన వారికి
కదిలి సమాధానమిడును కాలము హుస్సేన్

భావం :
ఓ హుస్సేన్! మనసు బాధపడేలా ఎవరైనా మాట్లాడితే వారికి మౌనమే మంచి సమాధానం. ఎందుకంటే మనకంటే మంచి సమాధానం వారికి కాలమే చెబుతుంది.

కె. మహబూబ్ హుస్సేన్
తెలుగు ఉపాధ్యాయులు
ఆర్ టి పి పి, కలమల్ల

చట్టం సాహితీ లోకం 95814 19999

## గోవిందుడే భావము భాగ్యమ్మును



భావమందున భాగ్యమందున
నీవే శ్రీహరి నీ వంతరాత్మవు

విశ్వాంతరాత్మువు విరాట్స్వరూపువు
శశ్వచ్ఛాంతివి నాద్యంత మచ్యుతువు
విశ్వాంభరుడవును విశ్వపాలకుడవు
ఆశ్వాసమిత్తు వాశ్రిత వరదుడీవు

తవచరణాలను ధాత కడిగెనట
అవనీశు బలి నల తొక్కిన పదమట
పావని జాహ్నవి భవ మొసగితివట
భవతరణము భవహరణ మంఘ్రులట

జయగోవిందుని జగతియె పొగిడెను
నియమముతో నిఖిలావని పొడగను
స్వయముగ గోవర్ధనగిరి నెత్తెను
దయాకరుడు భక్తార్తి హరించును

మురిపెముతో మురళిని మ్రోయింతువు
కరుణను గోపకులమ్మును గాతువు
సిరి మగసిరిగల శ్రీవేంకటేశువు శం
కరున కెరుకసిరి తిరిపె మొసగుదువు

రచన::శంకర్ జీ డబ్బికార్
ఊరు:: ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956
-----------

చట్టం సాహితీ లోకం 95814 19999

## ఓ మహిళా మేలుకో..!



ఓ మహిళా...తెలుసుకో..!
అసమానత ఒక అగ్ని కణమని ఈ
సమాజం మానవత్వంలేని ముళ్ల వనమని

"అర్ధనారీశ్వరం" అంటారు
"అరగంట కూడా నీతో
"సమానంగా నడవరు...
"స్త్రీని దేవతని "పూజిస్తారు
"దైనందినంలో దెయ్యంలా ద్వేషిస్తారు

స్త్రీని ఆకాశపు
అప్సరని కీర్తిస్తారు...కానీ కంటి
చూపుల కత్తులతో కాలుస్తారు ...
స్త్రీని జననీ, జగజ్జనని అంటారు...
జీవితాంతం వెట్టిచాకిరి చేయిస్తారు...

అమ్మ అనే అక్షరం
ఒక అమృతబిందువు...
కానీ ఆస్తుల లెక్కల్లో ఆ
అక్షరం...అనాధ శబ్దమవుతుంది...

అంతరిక్షాన్ని
తాకే ఆమె అడుగులు
ఇంకా అనుబంధాల
అంచులకే వేలాడుతున్నాయి ...
ఆమె ఆదిపరాశక్తి కాదంటారా..?
ఆమె శివుని శ్వాసలో సగం కాదంటారా..?

నోముల వ్రతాల వలలో
నిద్ర మాత్రలిచ్చే నీతి కథలు
మహిళలను మెలకువలోనే
మాయలో ముంచే గాయత్రీమంత్రాలు...

స్త్రీ కి స్వేచ్ఛ ఎక్కడ ..?
స్వాతంత్ర్యం ఏది..?
ఎంత వెదికినా సమాజంలో
సమానత్వం కనిపించదే...

పార్లమెంటు గోడల మధ్య
ప్రతిజ్ఞలు ప్రతిధ్వనిస్తాయి
కానీ హక్కుల పాదాలు
ఇంకా అక్కడ అడుగుపెట్టలేదు ...

వేయిదీపాలు వెలిగించినా
ఈ చీకటి కరిగేది కాదు
సమిష్టి స్ఫూర్తి శక్తి ఒక
సూర్యబింబమై వెలిగితే తప్ప...

అందుకే---
ఓ మహిళా...మేలుకో
నీ మౌనం వీడు
ఉప్పెనలా విరుచుకుపడు...
నీ గళం విప్పి పులిలా గర్జించు
సమాన హక్కుల
సూర్యోదయం వచ్చేవరకు
సమిష్టి సమరమే నీకు శరణ్యం...

ఓ మహిళా... మేలుకో.
నీ భవిష్యత్తుకు నీవే దీపస్తంభమవ్వు...
ఓ మహిళా...మేలుకో నీ శక్తి తెలుసుకో...
ఇకనైనా ఈ కంప్యూటర్ యుగంలోనైనా...

రచన:
కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్



చట్టం సాహితీ లోకం 95814 19999

## కర్మకు-కాలానికి జ్ఞాపకశక్తి చాల ఎక్కువ! అనుభవించాల్సిందే!



శ్రేయో స్వధర్మో విగుణః!
పరధర్మాత్ స్వనుష్టితాత్!
స్వధర్మో నిధనం శ్రేయః!
పరధర్మో భయావః!!

శ్రీమద్ భగవద్గీత 3వ అధ్యాయం కర్మయోగంలో 35 వ శ్లోకం గీతాచార్య శ్రీకృష్ణ భగవానుడు చెప్పినట్లు చక్కగా ఆచరించబడిన పర ధర్మం కన్నా, గుణ రహిత మైనప్పటికీ, స్వధర్మమే అత్యుత్తమమైనది! స్వధర్మా చరణలో మరణం సంభవిం చినప్పటికీ అదే ఉత్తమం!

కర్మమున పుట్టు జంతువు!
కర్మమునపెరుగు,వృద్ధిచెందు! కర్మమే సుఖదుఃఖముల,జన్మ పునర్జన్మలకు కారణ మధిపా!

ఈ పవిత్ర వేద భూమిలో స్వ
స్వధర్మం కన్నా పర ధర్మాన్ని ప్రేమించడం,ఆచరించడం చా లా దురదృష్టకరం! స్వధర్మం తప్పితే, కన్నతల్లిని చంపి పరాయితల్లిని పెంచినట్టే!
ఇది విజ్ఞతతోప్రజగ్రహించవలె!
అట్లు కానిచోకాలం,కర్మం
ఎవ్వరిని విడిచిపెట్టదు! ఉపేక్షించదు!
దాన్నిఅందరూ తప్పకఅనుభవించవలసినదే!

అన్నం పెట్టిన వారికి అన్యాయం చేసినా!
సాయం చేసిన వారిని మోసం చేసినా!
దారి చూపిన వారికి ద్రోహం చేసినా!
నమ్మినవారిని వంచనచేసినా! తల్లితండ్రులు పెద్దలు గురువు లను అవమానించినా!
ప్రాణ బిక్ష, క్షమా భిక్ష పెట్టిన వారి ప్రాణం తీసినా!
ఇది మహా పాపం! పాతకం!
ఈ రోజు చాలా సంతోషంగా ఉండవచ్చు!
కానీ........ కానీ....... .
కర్మకు, కాలానికి, జ్ఞాపకశక్తి చాలా ఎక్కువ! ప్రతిఫలం మాత్రం ఖచ్చితముగా అనుభవించి తీరవలసినదే! ఎవ్వ రిని విడిచిపెట్టదు!

డాక్టర్ ప్రాత రాజశేఖర్, ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు, చోడవరం.



చట్టం సాహితీ లోకం 95814 19999

## బోధన..



**మా వాడలో పంతులు గారు..**

మా వాడలో పంతులు గారు.. చందు కృష్ణయ్య,
మా పల్లె ప్రాంతంలో బోధకుడు, సిద్ధాంత కర్త,
సంస్కర్త, మంచి నేస్తం -ప్రజల సంక్షేమశీ కోసం,
బోధనలో సూరేపల్లి,
పదదు ఊసరవల్లి అంటే, సృజనకు కల్పవల్లి,
-వృత్తికి తగిన ప్రవృత్తి,సమస్యలకు నివృత్తి, అక్షర, సత్యంకు నిష్పత్తి, అక్షరం కోసం జాగృతి,
-జ్ఞనం కోసం యజ్ఞం, ప్రజ్ఞ కోసం సంజ్ఞ
-పైసా వసూలు చేయని దోపిడి,మాఫీ,అనుత్పాదకత, అనుకరణ ద్వారా దుబారా చేయడం తెలియదు
-పంతులు గారికి,సంతానం నవ రత్నాలు..నవజ్యోతులు
-విజ్ఞాన ఖనిగా,ఆయన ముని,రామచంద్రుని అడుగు,పాలన, సంయమనం పాటించడం
-ప్రత్యేకతలో అన్న, అందరి కన్నా మిన్న,మనసు వెన్న, పొందిన మన్నన..
-శిక్షణ, సుశిక్షణ,క్రమశిక్షణకు చర్యలు నిరంతరం..
-మానవుడిని శిల్పంగా చేసిన ఉలి,గిలి, చక్కలిగిలి..
-చిన్నపుడు మెలిపెట్టిన తొడపాశం, భవితకు నిర్దేశం,లేకుంటే రక్తపాశం
-భాష,భావం,నేర్పిన నైపుణ్యాలు ఉపాధికి దిశ..దశ, మార్గం సుగమం..
-పద్యంలో ఆద్యుడు గద్యంలో గుంటూరు గోంగూర.. వెళ్ళిన ఊరూర.. నోరూర
-ఉచిత బోధనలో దిట్ట, సాధన కోసం పరితపన
-సముచితాలకు సుచిత్రం
సంకుచితత్వం పై ఉక్కుపాదం,.
-పేదలకు చదువే మదుపు,అది కలవానికి అసలుకు వడ్డీ, అంటారు పంతులు క్రిష్ణయ్య గారు..
-పేదరిక విషవలయం ప్రారద్రోలడానికి హృదయ పథం,అందుకే పడతారు బ్రహ్మ రథం,
-సుదూర ప్రాంతాలకు,పంతులు గారు బదిలీ, ఊర్లో ప్రజా ప్రతినిధులు మజిలీ, అయిన సొంత ఊరికే గజిని,
-మూర్తిమత్వం, సంపూర్ణ వ్యక్తిత్వానికి, వికాస బోధన -సంస్కృతికి పెద్దపీట
సయోధ్య తెలిసిన రాముడు, పేరుకే కృష్ణుడు,
-సూక్ష్మీకరణ బోధనలో, ఆహార, ఆహార్యం లో
జొన్న అన్నం, రొట్టెలుతో
ఆరోగ్య సంరక్షణ ప్రభావం.మధుమేహంతో
-బెత్తంతో మార్పు,నేర్పు, కూర్పు తీర్పు,
-ఆరని మంటలు,ఆకలి మంటలు, ఊరు కాలుతుంటే,చుట్ట, బీడి వెలిగించుకొనే వారిపై అసంతృప్తి, ఆవేదన,వారి మూఢత్వంకు వదలి వేయక,మార్పు కోసం చిరు ప్రయత్నాలు..

-చందు ఆంజనేయులు.
విశ్రాంత ప్రాచార్యులు..

చట్టం సాహితీ లోకం 95814 19999

## ఓ కోయిలా! (గజల్ -- ఖండగతి)

కమ్మగా కుషీగా కూయవే కోయిలా
మదుల్లో మధురిమలు నింపవే కోయిలా॥

గానమై కంఠమూ విప్పవే కోయిలా
రాగమై గాలిలో తేల్చవే కోయిలా॥

కొమ్మపై కూర్చొనీ కుయ్యవే కోయిలా
తేనెలా చుక్కలూ జార్చవే కోయిలా॥

వేకువై వెలుగులు చిమ్మవే కోయిలా
వెన్నునూ తట్టుతూ లేపవే కోయిలా॥

చినుకులా సంతసం చిందవే కోయిలా
చింతల్ని దూరమూ చేయవే కోయిలా॥


ప్రేమగా పాటలూ పాడవే కోయిలా
ప్రాణమై గుండెలో నిలువవే కోయిలా॥

'రాజేంద్ర' హృదినీ తట్టవే కోయిలా
కవితనూ నిరతమూ నిలుపవే కోయిలా॥

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం.



----
----
-



# చట్టం సాహితీ లోకం

95814 19999

## అనుబంధాలు



ఒక కుటుంబం అంటే జన్మతః రక్త సంబంధం ఉన్న సమూహము.
కుటుంబం అందిస్తుంది ప్రేమ రక్షణ, భావోద్వేగమైన మద్దతును.
ఒక కుటుంబానికి ఆధారము, వ్యక్తుల మధ్య అనుబంధాలు.
కుటుంబ సభ్యుల మధ్య ఉన్న మానసిక బంధాలు.
మానవీయత మమత పరిఢవిల్లే మంచి సుమగంధాలు.
మమత, మమకారపు తేనియల తీపి ఆస్వాదనలు.
వివిధ వరసల తోడ పిలుచుకొనే రకరకాల పిలుపులు.
ఆనందంగా, ఆప్యాయంగా చేసుకొనే హాస్య కవ్వింపులు.
పండుగ రోజుల నాడు తుళ్ళిపడే ముద్దులు, మురిపాలు.
ఒకరికి ఆపద వస్తే నలుగురు కలిసి తోడుగా వెనుకుండి
నడిపించే అనుభూతికి బలమైన ఆలంబనయే, కుటుంబ భావన.
నలుగురు మనుషుల కలయిక మాత్రమే కాదు, కుటుంబం అంటే.
వారి మధ్య పెనవేసుకున్న బలమైన ప్రేమానురాగాలు, ఆప్యాయత.
ఈ మధ్య ఎందుకో పలచన అవుతున్నాయి,మానవీయ బంధాలు.
మనుషుల మధ్య ప్రేమలను పచ్చనోట్లు కప్పేడుతున్నాయి.
సంకుచిత భావనలతో ఉమ్మడి కుటుంబాలు కుంచించుకుపోతున్నాయి.
కనుమరుగవుతున్నది బాధలను, బాధ్యతలను పంచుకొనే ధోరణి.
వ్యక్తిగత విలువలు, సామాజిక వికాసానికి పునాది భారతీయ కుటుంబము.
ప్రపంచానికి ఆదర్శం భారతీయ కుటుంబ వ్యవస్థ. రక్షించుకోవాలి మనమే.
అపార్థాలు, అనుమానాలతో, చెప్పుడు మాటలతో కుటుంబ బంధాలు తెంచుకోకు.
మాట పట్టింపులతో ,మనసు కష్టపెడుతూ దూరాలను పెంచుకోకు.

కవి: ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు, ఎన్టీఆర్ జిల్లా



# బాలయ్యతో కొరటాల శివ మూవీ





ప్రస్తుతం కొరటాల శివ ఫోకస్ అంతా 'దేవర' సీక్వెల్ పైనే ఉందని అందరూ అనుకున్నారు. కానీ ఎన్టీఆర్ బిజీగా ఉండడంతో కుదరడం లేదు. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నారు. ఆ ప్రాజెక్ట్ పూర్తయి 'దేవర-2' మొదలవ్వడానికి కనీసం ఏడాది నుంచి ఏడాదిన్నర సమయం పట్టేలా ఉంది. ఈ ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా, కొరటాల ఒక పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారట. ఇప్పటికే ఈ కథను బాలయ్యకు వినిపించడం, దానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం కూడా జరిగిపోయాయని సమాచారం. అయితే నందమూరి అభిమానుల్లో మెదులుతున్న ప్రశ్న ఏంటంటే.. దేవర 2 కంటే ముందే ఈ సినిమా ఉంటుందా అంటే అవుననే అంటున్నాయి టాలీవుడ్ వర్గాలు. ఎన్టీఆర్ డేట్స్ దొరికే వరకు వేచి చూడకుండా, బాలయ్యతో ఒక సెన్సేషనల్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని కొరటాల భావిస్తున్నారు. ఇది టాలీవుడ్ వరకు పరిమితమవుతుందా లేక పాన్ ఇండియా రేంజ్‌లో ఉంటుందా అనే క్లారిటీ రావాల్సి ఉంది. అయితే బాలయ్య క్రేజ్ ఇప్పుడు నేషనల్ లెవల్‌లో ఉంది కాబట్టి, ఇది భారీ లెవల్‌లోనే ఉండే అవకాశం ఉంది.

బాలయ్య లైనప్ చూస్తుంటే ఫ్యాన్స్‌కు పూనకాలు రావడం ఖాయం. ఇప్పటికే గోపీచంద్ మలినేనితో ఒక సినిమా పట్టాలెక్కనుంది. అలాగే వివేక్ ఆత్రేయ, క్రిష్ వంటి దర్శకులతో సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. ఈ గ్యాప్‌లో కొరటాల శివ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళ్తుంది..? ఒకవేళ ఈ సినిమా గనుక మొదలైతే, కొరటాల శివ దర్శకత్వంలో చేయబోయే దేవర-2 మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉందా అనేది తెలియాల్సి ఉంది. బాలయ్య మార్క్ యాక్షన్.. కొరటాల మార్క్ సోషల్ మెసేజ్ కలిసి బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాయో చూడాలి. మరి ఎన్టీఆర్ కంటే ముందే కొరటాల బాలయ్య సినిమాను పూర్తి చేస్తారా..? ఈ సినిమా పై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుంది..? అనే విషయాలు తెలియాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే. మన బాలయ్య ఊపు చూస్తుంటే ఏదైనా సాధ్యమే అనిపిస్తోంది.

--------------

# శౌర్యువ్ దర్శకత్వంలో ....విజయ్ కొత్త ప్రాజెక్ట్




ఇప్పటికే రెండు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ.. శౌర్యువ్ దర్శకత్వంలో నటించే అవకాశాలున్నాయంటూ ఇటీవల ప్రచారం జరిగింది. దానిపై శనివారం అధికారిక ప్రకటన వెలువడింది. శౌర్యువ్‌తో సినిమాని ప్రకటిస్తూ.. విజయ్ షేర్ చేసిన పోస్టర్ ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ఈ పోస్టర్‌తో మూవీ టీమ్‌ని పరిచయం చేశారు. జంతువులు, ఆయుధాలను హైలైట్ చేయడంతో ఇది వైలెంట్ మూవీ అని అర్థమవుతోంది. 'ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే' అనే క్యాప్షన్ బట్టి.. ప్రేమలో విఫలమైన ఓ యువకుడి కథగా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్టు తెలుస్తోంది. 'హాయ్ నాన్న'తో తొలి ప్రయత్నంలోనే మెప్పించిన దర్శకుడు శౌర్యువ్. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంతో విజయం అందుకున్న ఆయన.. ఇప్పుడు యాక్షన్‌కు ప్రాధాన్యం ఇచ్చినట్లు పోస్టర్‌ని చూస్తే తెలుస్తోంది. వర్కింగ్ టైటిల్‌తో త్వరలో ప్రారంభం కానున్న ఈ సినిమాకి హేషబ్ అబ్దుల్ సంగీత దర్శకుడు. హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ అలెజంద్రో మార్టినెజ్ ఈ చిత్రానికి వర్క్ చేయనుండటం విశేషం. హీరోయిన్ వివరాలు ఇంకా ప్రకటించలేదు. రాహుల్ సాంకృత్యాన్ డైరెక్షన్‌లో 'రణబాలి'లో నటిస్తున్నారు విజయ్. ఇదొక పీరియాడికల్ యాక్షన్ మూవీ. రష్మిక హీరోయిన్. ఈ చిత్రం సెప్టెంబరు 11న విడుదల కానుంది. మరోవైపు, రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్దన'లో విజయ్ నటిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో కీర్తి సురేశ్ హీరోయిన్.



# అన్ని షేడ్స్‌లో నటించాల్సిందే: రాశి



ఒకప్పుడు హీరోయిన్‌గా మెరిసిన రాశి ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సందడి చేస్తున్నారు. ఆమె కీలక పాత్ర పోషించిన కొత్త సినిమా 'పాపం ప్రతాప్' మూవీ సక్సెస్ మీట్‌లో అడిగిన ప్రశ్నలకు రాశి సమాధానాలిచ్చారు. 'నిజం సినిమాలో మీరు నెగెటివ్ క్యారెక్టర్‌లో నటించారు. తర్వాత హీరోయిన్‌గా అవకాశాలు రాలేదు' అని ప్రస్తావించగా.. అది నెగెటివ్ అవుతుందని అనుకోలేదన్నారు. 'ఏ సినిమాలో ఎలాంటి పాత్ర కావాలన్నది నేను నిర్ణయించను. 'మిమ్మల్ని అనుకొనే ఈ సినిమాలోని పాత్ర రాశాను' అని పాపం ప్రతాప్ దర్శకుడు చెప్పారు. ఇలా ఎవరు చెప్పినా.. ఆయా పాత్రలు నచ్చితేనే నటిస్తా. అది పాజిటివ్ క్యారెక్టరా? నెగెటివ్ రోలా? అనేది పట్టించుకోను. ఏదైనా ఒకటే. ఓ నటిగా అన్నిరకాల షేడ్స్ ఉన్న రోల్స్ ప్లే చేయాలి. ఆ ఉద్దేశంతోనే 'నిజం'లో నటించా. కానీ, ఆ పాత్ర అంతగా నెగెటివ్ అవుతుందని అనుకోలేదు. ఇకపై ఏ రోల్ అయినా ప్రేక్షకులు అంగీకరించేవిధంగా ఉంటేనే చేస్తాను అని తెలిపారు. మహేశ్‌బాబు హీరోగా దర్శకుడు తేజ తెరకెక్కించిన చిత్రం 'నిజం'. ఇందులో గోపీచంద్ విలన్‌గా నటించారు. రాశి కూడా నెగెటివ్ ఛాయలున్న పాత్రలో కనిపించి, ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. కథానాయికగా రాణిస్తున్న సమయంలో ఇలాంటి రోల్ చేయడం ఆమె కెరీర్‌పై ప్రభావం చూపింది. 2003లో ఈ మూవీ రిలీజ్ అయింది. 'పాపం ప్రతాప్' విషయానికొస్తే.. తిరువీర్ హీరోగా ఎస్పీ దుర్గా నరేశ్ రూపొందించారు. శుక్రవారం విడుదలైన ఈ సినిమా ప్రేక్షకాదరణ పొందింది.

# వారణాసి కోసం పాట చిత్రీకరణ



కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'వారణాసి'. ఈ సినిమా గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌లో చిత్రీకరణ చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇక్కడే ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో పాట చిత్రీకరణ చేస్తున్నట్లు సమాచారం. దీనికి ప్రముఖ కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ నృత్యరీతులు అందిస్తున్నట్లు తెలిసింది. ఈ పాట చిత్రీకరణ పూర్తయ్యాక చిత్ర బృందం మే నెలంతా విరామం తీసుకోనుందని.. జూన్‌లో షూట్ తిరిగి ప్రారంభించనున్నారని తెలుస్తోంది. వివిధ యుగాలతో ముడిపడి సాగే ఆసక్తికర కథతో ఈ సినిమా ముస్తాబవుతుండగా.. మహేశ్ దీంట్లో శ్రీరాముడిగా, రుద్రగా రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్నారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సంగీతం: ఎంఎం కీరవాణి, కథ: కె విజయేంద్ర ప్రసాద్, ఎస్ఎస్ కంచి, మాటలు: దేవ కట్టా, ఛాయాగ్రహణం: పీఎస్ వినోద్.

# సల్మాన్‌లో వంశీ పైడిపల్లి మూవీ

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మరియు టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ శనివారం పట్టాలెక్కింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై అగ్ర నిర్మాత దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం రెగ్యులర్ షూటింగ్ నేటి నుంచి ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రాజెక్టులో 'లేడీ సూపర్ స్టార్' నయనతార కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు అప్పుడే ఆకాశాన్ని తాకాయి. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, వంశీ పైడిపల్లి డైరెక్షన్‌లో నటించడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పాన్-ఇండియా చిత్రంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ నెలనుంచే షూటింగ్ మొదలవుతుందని గతంలోనే ప్రకటించిన చిత్ర బృందం, ఈరోజు నుంచి కెమెరా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించింది. యాక్షన్ మరియు ఎమోషన్స్ కలయికగా రానున్న ఈ చిత్రం 2027 ప్రథమార్ధంలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.



# చట్టం స్పోర్ట్స్

# సన్ రైజర్స్ జట్టుకు గాయాల బెడద



### సీమర్ డేవిడ్ పేన్ చీలమండ గాయం
### ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యే చాన్స్!?

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టును గాయాల బెడద వెంటాడుతూనే ఉంది. తాజాగా ఈ మాజీ ఛాంపియన్ కు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇంగ్లాండ్ లెఫ్ట్ ఆర్మ్ సీమర్ డేవిడ్ పేన్ చీలమండ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఈ విషయాన్ని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా అధికారికంగా ధృవీకరించింది. 35 ఏళ్ల పేన్ ఈ సీజన్‌లో ఆడిన రెండు మ్యాచ్‌ల్లో రెండు వికెట్లు తీసి పర్వాలేదనిపించాడు. ముఖ్యంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. అతను త్వరగా కోలుకోవాలని టీమ్ సభ్యులు ఆకాంక్షించారు. నిజానికి ఈ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ ప్లేయర్లు గాయపడటం ఇది మొదటిసారి కాదు. అంతకుముందు ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ బ్రైడన్ కార్స్ చేతి గాయంతో టోర్నీ ప్రారంభంలోనే నిష్క్రమించాడు. అతని స్థానంలో శ్రీలంక ఫాస్ట్ బౌలర్ దిల్షాన్ మధుశంకను జట్టులోకి తీసుకున్నారు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు, మూడు ఓటములతో నాలుగో స్థానంలో ఉన్న హైదరాబాద్ జట్టుకు ఈ గాయాలు ఒక పెద్ద సవాలుగా మారాయి. ప్రస్తుతం జట్టు నెట్ రన్ రేట్ ౦0.576 గా ఉంది.ఒకవైపు డేవిడ్ పేన్ దూరం అవ్వడం ఇబ్బంది కలిగించినా, మరోవైపు ఎస్ఆర్‌హెచ్ ఫ్యాన్స్‌కు ఒక అదిరిపోయే గుడ్ న్యూస్ అందింది. జట్టు రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ ఫిట్‌నెస్ టెస్ట్ క్లియర్ చేశాడు. త్వరలోనే అతను స్క్వాడ్‌తో చేరబోతున్నాడు. ఏప్రిల్ 25న జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో కమిన్స్ బరిలోకి దిగే అవకాశం ఉంది. కమిన్స్ అందుబాటులో లేని సమయంలో ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో టీమ్ రెండు మ్యాచ్‌ల్లో గెలిచి తన ఉనికిని చాటుకుంది. గత సోమవారం టేబుల్ టాపర్స్ రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ అద్భుత విజయం సాధించింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన ఎస్ఆర్‌హెచ్, ప్రత్యర్థిని 159 పరుగులకే కట్టడి చేసింది. అరంగేట్రం చేసిన యువ బౌలర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో నాలుగు వికెట్లు తీసి రాజస్థాన్ పతనాన్ని శాసించారు. 57 పరుగుల తేడాతో గెలిచిన ఆరెంజ్ ఆర్మీ ఇప్పుడు ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఉంది. శనివారం తమ హోమ్ గ్రౌండ్ అయిన ఉప్పల్ స్టేడియంలో ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడనుంది. హోమ్ క్రౌడ్ ముందు రుతురాజ్ సేనను ఓడించి విజయ పరంపరను కొనసాగించాలని హైదరాబాద్ ప్లాన్ చేస్తోంది. సొంతగడ్డపై రాయల్స్ పై గెలుపొందడం, చెన్నైతో మ్యాచ్ కూడా సొంతగడ్డపైనే జరుగనుండటంతో ఈ విజయంపై కన్నేసింది. ఇక డబుల్ హెడర్ లో భాగంగా శనివారం రాత్రి ఈ మ్యాచ్ జరుగుతుంది. ఇప్పటికే ఈ మ్యాచ్ పై ఫుల్ క్రేజ్ ఉండగా, టికెట్లకు భారీ డిమాండ్ ఉంది.

# కోహ్లీని కాదని ప్రదీప్ సాంగ్వాన్‌ను తీసుకున్న ఢిల్లీ



టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంటే ఇప్పుడు ఒక బ్రాండ్. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు అతను వెన్నెముక. అయితే, 2008లో జరిగిన మొట్టమొదటి ఐపీఎల్ వేలంలో ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుత ఢిల్లీ క్యాపిటల్స్) కోహ్లీని కాదని ప్రదీప్ సాంగ్వాన్‌ను ఎంచుకోవడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఆ నిర్ణయం వెనుక ఉన్న అసలు కారణాలను వెల్లడించాడు. జట్టులో బ్యాటర్లు ఎక్కువగా ఉండటం వల్లే కోహ్లీని తీసుకోలేకపోయామని సెహ్వాగ్ స్పష్టం చేశారు. సెహ్వాగ్ మాటల ప్రకారం.. 2008లో ఢిల్లీ జట్టులో ఓపెనర్లుగా తాను, గౌతమ్ గంభీర్ ఉండేవాళ్లమని, తమ టీమ్‌లోనే శిఖర్ ధావన్, తిలకరత్న దిల్షాన్ కూడా ఉన్నారని గుర్తు చేశాడు. వారు కూడా ఓపెనర్లే అయినప్పటికీ, తాను గంభీర్ ఓపెనింగ్ చేయడం వల్ల వారిని మూడు, ఐదు స్థానాల్లో ఆడించాల్సి వచ్చేదని తెలిపాడు. నాలుగో స్థానంలో మనోజ్ తివారీ ఉండేవాడని, ఇలా టీమ్ మొత్తం టాప్ ఆర్డర్ బ్యాటర్లతో నిండిపోయిందని పేర్కొన్నాడు. ఆ సమయంలో విరాట్ కోహ్లీ కూడా టాప్ ఆర్డర్‌లోనే బ్యాటింగ్ చేసేవాడని, అతన్ని ఎక్కడ ఆడించాలో తమకు అర్థం కాలేదని సెహ్వాగ్ వివరించాడు. జట్టులో బ్యాటింగ్ విభాగం బలంగా ఉన్నా, బౌలింగ్ లో లోటు ఆ సమయంలో కనిపించిందని సెహ్వాగ్ అన్నాడు. విరాట్ కోహ్లీని టీమ్‌లోకి తెచ్చేంత ఖాళీ తమ బ్యాటింగ్ లైన్ అప్‌లో లేదని, తమకు అప్పుడు ఒక మంచి బౌలర్ అవసరం పడిందని తెలిపాడు. అందుకే కోహ్లీని వదిలేసి ఎడమచేతి వాటం పేసర్ ప్రదీప్ సాంగ్వాన్‌ను తీసుకోవాలని నిర్ణయించుకున్నామని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. ఆ వేలంలో ఆర్‌సీబీ కోహ్లీని కేవలం రూ. 12 లక్షలకే దక్కించుకుంది. ఆ తర్వాత కోహ్లీ చరిత్ర సృష్టించడం అందరికీ తెలిసిందే. ఇక వేలం సమయంలో ఢిల్లీకి సెహ్వాగే కెప్టెన్ గా ఉండి, జట్టు మేనేజ్మెంట్ నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. మరోవైపు గత 19 ఏళ్లుగా కోహ్లీ ఒకే జట్టు తరపున ఆడుతుండటం విశేషం. ఢిల్లీ వదులుకున్న కోహ్లీ, బెంగళూరు జట్టుకు ప్రాణప్రదంగా మారాడు. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 272 మ్యాచ్‌లు ఆడిన విరాట్ ఏకంగా 8,889 పరుగులు సాధించాడు. ఇందులో 8 సెంచరీలు, 65 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కోహ్లీ రికార్డు నెలకొల్పాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026 సీజన్‌లో కూడా కోహ్లీ తన విశ్వరూపం చూపిస్తున్నాడు. ఐదు మ్యాచ్‌ల్లోనే రెండు హాఫ్ సెంచరీలతో కలిపి 228 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో అందరికంటే ముందున్నాడు. ఒకవేళ ఆరోజు ఢిల్లీ కోహ్లీని తీసుకుని ఉంటే, ఆ టీమ్ చరిత్ర మరోలా ఉండేదని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఇక ఐపీఎల్ మొదలై 19 ఏళ్లు గడుస్తున్నప్పటికీ గతేడాదే ఆర్సీబీ తొలి టైటిల్ నెగ్గగా, ఢిల్లీ మాత్రం ఇప్పటివరకు రన్నరప్ తో సరిపెట్టుకుంది.

# వరల్డ్‌కప్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం



భారత్ – శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన 2026 టీ20 ప్రపంచకప్ గతనెల విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నీ ఫైనల్?లో న్యూజిలాండ్?ను చిత్తుగా ఓడించి భారత్ విశ్వవిజేతగా నిలిచింది. అయితే ఈ టోర్నమెంట్ ముగిసి నెల రోజులు గడిచిన తర్వాత తాజాగా దీనిపై ఓ షాకింగ్ వార్త వెలుగులోకి వచ్చింది. టోర్నీలో న్యూజిలాండ్?తో జరిగిన మ్యాచ్?లో కెనడా మ్యాచ్ ఫిక్సింగ్?కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ మ్యాచ్?పై ఐసీసీ తాజాగా విచారణ ప్రారంభించింది. చెన్నై చెపాక్ స్టేడియం వేదికగా కెనడా – న్యూజిలాండ్ జట్ల మధ్య లీగ్ స్టేజ్?లో? మ్యాచ్ జరిగింది. ఇందులో కివీస్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి సూపర్ 8కు దూసుకొచ్చింది. అయితే ఈ మ్యాచ్?లో కెనడా మ్యాచ్ ఫిక్సింగ్?కు పాల్పడిందని ఇటీవల సీబీసీ ఓ డాక్యుమెంటరీ రూపొందించింది. ఇది ఇప్పుడు క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఈక్రమంలోనే కెనడా క్రికెట్ జట్టుపై ఐసీసీ అవినీతి నిరోధక విభాగం రెండు కీలక విచారణలను ప్రారంభించినట్లు ఈఎస్?పీఎన్ క్రిక్ఇన్ఫో నివేదిక పేర్కొంది. ఈ మ్యాచ్ ఛేజింగ్?లో? కివీస్ నాలుగు ఓవర్లకు 35– 2 స్కోర్?తో ఉంది. అయితే ఆ తర్వాత కెనడా కెప్టెన్ దిల్ప్రీత్ బాజ్వా వేసిన ఐదో ఓవర్?లో ఒక 'నో– బాల్', ఓ 'వైడ్' సహా 15 పరుగులు వచ్చాయి. ఆ ఓవర్ తర్వాత మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. కివీస్ బ్యాటర్లు రెచ్చిపోయి ఆడాడు. ఫలితంగా కివీస్ 174 పరుగుల ఛేదనలలో 15.1 ఓవర్లలో అందుకుంది. అయితే మ్యాచ్?లో ఆ ఓవర్ టర్నింగ్ పాయింట్ అయ్యింది. ఈ క్రమంలో కెప్టెన్ బజ్వా వేసిన ఓవర్?పై అనుమానాలు మొదలయ్యాయి. మ్యాచ్?లో ఆ ఓవర్ అనుమానస్పదంగా మారిందని కెనడాకు చెందిన ఇన్వెస్టిగేషన్ కార్యక్రమం 'ది ఎఫ్త్ ఎస్టేట్' పేర్కొంది. అది నిజంగానే పేలవమైన బౌలింగా, లేక కెప్టెన్ ఉద్దేశపూర్వకంగానే అన్ని పరుగులు ఇచ్చేశాడా? అన్న అశంలో ఐసీసీ విచారణ జరుపుతోంది. ఇప్పుడు ఈ ఓవర్ విచారణ పరిధిలోకి వచ్చింది. అది నిజంగానే పేలవమైన బౌలింగా, లేక కెప్టెన్ ఉద్దేశపూర్వకంగానే అన్ని పరుగులు ఇచ్చేశాడా? దీనికి ఏదైనా 'స్పాట్ – ఫిక్సింగ్' లేదా బెట్టింగ్‌తో సంబంధం ఉందా? అనే కోణంలో విచారణ జరుపుతోంది. ఇలాంటి వ్యవహారాలపై ఎప్పటికప్పుడు స్పందించే స్థితిలో ఏసీయూ లేదని ఐసీసీ తాత్కాలిక జీఎం అండ్రూ ఎఫ్?గ్రేవ్ తెలిపారు. దీని గురించి విచారణ తర్వాతే అసలు నిజాలు తేలుతాయని పేర్కొన్నారు. అయితే ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, 2026 టీ20 ప్రపంచ కప్ ప్రారంభానికి కేవలం మూడు వారాల ముందే బాజ్వా కెనడా జాతీయ జట్టు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు.

కెనడా క్రికెట్ జట్టు ప్రస్తుతం క్లిష్ట సమయాన్ని ఎదుర్కొంటోంది. ఆటగాళ్లపై వచ్చిన అవినీతి ఆరోపణలే కాకుండా, జట్టు ఎంపికలో జరిగిన అవకతవకలను వెల్లడించే ఒక టెలిఫోన్ సంభాషణ రికార్డింగ్ కూడా బయటపడింది. ఆ ఆడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. అందులో, జాతీయ జట్టులోకి కొందరు ఆటగాళ్లను పక్కాగా ఎంపిక చేయాలని తనపై ఒత్తిడి వచ్చిందని మాజీ కోచ్ ఖుర్రం చౌహాన్ పేర్కొన్నట్లు అందులో ఉంది. తనపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తులు బోర్డులోని సీనియర్ సభ్యులేనని అతను తెలిపాడు.

....

# కోహ్లీ ఒక్క లైక్‌తో సోషల్ మీడియాలో ట్రెండ్



ఒకే ఒక్క లైక్... సోషల్ మీడియానే షేక్ చేస్తోంది. ఇండియన్ స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ తాజాగా మోడల్ లిజ్‌లాజ్ పోస్ట్ లైక్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై నెటిజన్లు నెట్టింట మీమ్స్‌తో హల్చల్ చేస్తున్నారు. ఒక్కసారిగా సదరు మోడల్ పేరు నెట్టింట ట్రెండ్ అయిపోయింది. ఇన్‌ఫ్లుయెన్సర్ లిజ్‌లాజ్ పోటోలతో కూడిన పోస్టును కోహ్లీ లైక్ చేయడం వైరల్‌గా మారింది. ఆమెను ఫాలో కానప్పటికీ లైక్ కొట్టడం చర్చనీయాంశమైంది. జర్మనీకి చెందిన ఈమె 'గోల్డెన్ అవర్ షాట్స్' అంటూ తన ఫోటోలను షేర్ చేసింది. జనవరి 30న పెట్టిన ఈ పోస్టుకు కోహ్లీ లైక్ కొట్టినట్లు కనిపించింది. దీన్ని ఆయన అభిమానులు సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు. అయితే, ఇది అనుకోకుండా జరిగిందా? అల్గారిథమ్ వల్ల జరిగిందా? అంటూ డిబేట్ మొదలెట్టారు. కొందరు ఫన్ ఎమోజీస్‌తో నింపేశారు. అసలు ఆమె ఎవరు? అంటూ తెగ సెర్చ్ చేస్తున్నారు. లిజ్ లాజ్ జర్మనీకి చెందిన ఇన్‌ఫ్లుయెన్సర్. సగం సౌతాఫ్రికాకు చెందిన మూలాలు కూడా ఉన్నాయి. ఎంఎస్సీ సైకాలజీ కంప్లీట్ చేసింది. వ్లోగర్, సింగర్‌గా తన ఇన్ స్టా ఐడీని పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ... ట్రావెల్ వ్లాగ్స్, లైఫ్ స్టైల్ కంటెంట్, మ్యూజిక్ వీడియోలు షేర్ చేస్తుంటుంది.ఆర్సీబీకి ఫ్యాన్స్ అంటూ తాజాగా ఓ వీడియోను తన ఇన్ స్టా స్టోరీలో పెట్టుకుంది. సెలబ్రిటీ ఫోటోగ్రాఫర్ అద్వైత్ వైద్య ఆమెతో ఫోటో షూట్ చేయగా... వాటిని ఇన్ స్టాలో షేర్ చేశారు. ఇప్పటివరకూ లిజ్‌లాజ్‌కు దాదాపు 4.27 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. 274 పోస్టులు చేశారు. సాక్షాత్తూ భారత క్రికెట్ లెజెండ్ ఆమె పోస్టుకు లైక్ చేయడంతో ఒక్కసారిగా ఫేమస్ అయిపోయారు. లిజ్ లాజ్ జర్మనీకి చెందిన ఇన్‌ఫ్లుయెన్సర్. సగం సౌతాఫ్రికాకు చెందిన మూలాలు కూడా ఉన్నాయి. ఎంఎస్సీ సైకాలజీ కంప్లీట్ చేసింది. వ్లోగర్, సింగర్‌గా తన ఇన్ స్టా ఐడీని పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ... ట్రావెల్ వ్లాగ్స్, లైఫ్ స్టైల్ కంటెంట్, మ్యూజిక్ వీడియోలు షేర్ చేస్తుంటుంది. ఆర్సీబీకి ఫ్యాన్స్ అంటూ తాజాగా ఓ వీడియోను తన ఇన్ స్టా స్టోరీలో పెట్టుకుంది. సెలబ్రిటీ ఫోటోగ్రాఫర్ అద్వైత్ వైద్య ఆమెతో ఫోటో షూట్ చేయగా... వాటిని ఇన్ స్టాలో షేర్ చేశారు. ఇప్పటివరకూ లిజ్‌లాజ్‌కు దాదాపు 4.27 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. 274 పోస్టులు చేశారు. సాక్షాత్తూ భారత క్రికెట్ లెజెండ్ ఆమె పోస్టుకు లైక్ చేయడంతో ఒక్కసారిగా ఫేమస్ అయిపోయారు.

# హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ ఆశించిన స్థాయిలో లేదు

### హార్దిక్ పాండ్యాపై మనోజ్ తివారీ విమర్శలు



ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా ముంబై ఇండియన్స్ జట్టు వరుస పరాజయాలతో సతమతమవుతోంది. ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌ల్లో కేవలం ఒకే ఒక్క విజయాన్ని నమోదు చేసిన ముంబై ఇండియన్స్.. పాయింట్ల పట్టికలో అట్టడుగు నుంచి రెండో స్థానంలో ఉంది. గురువారం పంజాబ్ కింగ్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఘోరంగా ఓడిపోవడంతో కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం మార్చి 29న కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుపై మాత్రమే ముంబై ఇండియన్స్ విజయం సాధించింది. ముంబై ఇండియన్స్ వైఫల్యాలపై మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ ఘాటుగా స్పందించారు. హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ ఆశించిన స్థాయిలో లేదని.. జట్టును ముందుండి నడిపించడంలో హార్దిక్ విఫలమవుతున్నాడని విమర్శించారు. రోహిత్ శర్మ సారథ్యంలో ముంబై జట్టు 2013 నుంచి 2023 మధ్య 5 ట్రోఫీలను గెలుచుకుందని గుర్తు చేసిన మనోజ్ తివారీ.. రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించడం ద్వారా ఫ్రాంచైజీ పెద్ద అన్యాయం చేసిందని అభిప్రాయపడ్డారు."హార్దిక్ పాండ్యా తనంతట తానుగా కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకుని, తిరిగి రోహిత్ శర్మకు పగ్గాలు అప్పగించాలి" అని మనోజ్ తివారీ సూచించారు. గత రెండేళ్లుగా ముంబైకి ట్రోఫీ రాలేదని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఈ ఏడాది కూడా అదే పునరావృతమయ్యేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జట్టులో ఐకమత్యం లోపించిందని, కెప్టెన్ నిర్ణయాలు సరిగ్గా లేవని ఆయన కుండబద్దలు కొట్టారు.పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ తీసుకున్న నిర్ణయాలను మనోజ్ తివారీ తప్పుబట్టారు. విధ్వంసకర బ్యాటర్ షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్‌ను కాదని, హార్దిక్ తనను తాను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు ప్రమోట్ చేసుకోవడం వల్ల జట్టు నష్టపోయిందని విమర్శించారు. అలాగే జస్ప్రీత్ బుమ్రాతో మొదటి ఓవర్ వేయించకపోవడం.. ఫామ్‌లో లేని దీపక్ చాహర్‌కు బంతిని ఇవ్వడం వంటి వ్యూహాత్మక లోపాలు ముంబై ఓటమికి కారణమయ్యాయని ఆయన విశ్లేషించారు.

# గుజరాత్ టైటాన్స్‌కు బిగ్ షాక్..

### టోర్నీ నుంచి టామ్ బాంటన్ ఔట్!



ఐపీఎల్ 2026 సీజన్ మధ్యలో గుజరాత్ టైటాన్స్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టులోని స్టార్ ప్లేయర్, జోస్ బట్లర్ దేశస్థుడైన ఇంగ్లాండ్ బ్యాటర్ టామ్ బాంటన్ గాయం కారణంగా ప్రస్తుత సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. వేలి గాయంతో బాధపడుతున్న టామ్ బాంటన్ టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లకు అందుబాటులో ఉండదని ఐపీఎల్ అధికారికంగా శుక్రవారం ప్రకటించింది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో జరగనున్న కీలక మ్యాచ్‌కు ముందు ఈ వార్త శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ జట్టును కలవరపెడుతోంది.టామ్ బాంటన్ స్థానాన్ని భర్తీ చేసేందుకు గుజరాత్ టైటాన్స్ వేగంగా పావులు కదిపింది. దక్షిణాఫ్రికాకు చెందిన యువ వికెట్ కీపర్, బ్యాటర్ కానర్ ఎస్టర్‌హుజెన్‌ను బాంటన్ రీప్లేస్‌మెంట్‌గా జట్టులోకి తీసుకుంది. కేవలం రూ. 75 లక్షల బేస్ ధరతో ఎస్టర్‌హుజెన్ గుజరాత్ జట్టులో చేరాడు. 24 ఏళ్ల ఈ యువ ప్లేయర్ ఐపీఎల్‌లో అడుగుపెట్టడం ఇదే తొలిసారి. టామ్ బాంటన్ దూరం కావడంతో వచ్చిన లోటును ఈ యువ సంచలనం ఏ మేరకు భర్తీ చేస్తాడన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దక్షిణాఫ్రికా క్రికెట్‌లో కానర్ ఎస్టర్‌హుజెన్ స్టార్‌గా పేరు తెచ్చుకున్నాడు. గత నెలలో న్యూజిలాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ద్వారా కానర్ ఎస్టర్‌హుజెన్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఆ సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎస్టర్‌హుజెన్.. రెండుసార్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డులను గెలుచుకోవడమే కాకుండా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా కూడా నిలిచాడు. దక్షిణాఫ్రికా 1–2తో వెనుకబడిన స్థితి నుంచి సిరీస్‌ను 3–2తో గెలవడంలో అతను కీలక పాత్ర పోషించాడు.ఐపీఎల్ టోర్నమెంట్ అత్యంత కీలక దశకు చేరుకుంటున్న సమయంలో ఈ మార్పు చోటుచేసుకోవడం గమనార్హం. గుజరాత్ టైటాన్స్ తమ తదుపరి మ్యాచ్‌ను అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఆడనుంది. ఈ హోమ్ మ్యాచ్‌కు ముందే కొత్త ఆటగాడు జట్టుతో చేరనుండటం గిల్ సేనకు కొంత ఊరటనిచ్చే విషయమే. దక్షిణాఫ్రికాలో తన సత్తా చాటిన ఈ యువ హిట్టర్, భారత గడ్డపై ఐపీఎల్ అరంగేట్రంలో ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో చూడాలి.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999